జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | శుక్రవారం 6 నవంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 114 | పేజీలు : 8 | వెల : 1/-

RNI NO.APTEL/2010/36516

WANTED



గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, విద్యాసంస్థల ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail : prajajyothidaily@gmail.com

కాంగ్రెస్‌లో కొత్త పంచాయితీ!

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలను పరిష్కరించే విషయంలో పార్టీ నేతల మధ్య అధికార పరిధి, హోదాల అంశం వివాదాస్పదంగా మారింది. ఢిల్లీలో జరిగిన ఓ గొడవకు సంబంధించి మంత్రి దామోదర రాజనర్సింహ, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావును విచారణకు పిలవడం పార్టీలో కొత్త చర్చకు దారితీసింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) శాశ్వత సభ్యుడిగా ఉన్న మాజీ డిప్యూటీ సీఎం, ప్రస్తుత సీనియర్ మంత్రిని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ విచారణకు పిలవడంపై పార్టీలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ అంతర్గత వ్యవహారాల్లో ఎవరి పరిధి ఎంత? ఏ స్థాయి నాయకుడిని ఎవరు విచారించాలి? అన్న ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమం సందర్భంగా మంత్రి దామోదర తనను దుర్భాషలాడినట్టు జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు పార్టీ నాయకత్వానికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్.. ఇద్దరినీ గాంధీభవన్‌కు పిలిచి వివరణ తీసుకోవాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా గురువారం విచారణకు హాజరుకావాలని ఇద్దరు నాయకులకు సూచించారు. ఉద యం 11.30 గంటలకు మంత్రి దామోదర, 12.30 గంటలకు లక్ష్మీకాంతారావు గాంధీభవన్‌కు రానున్నట్టు మీడియా వేదికగా టీపీసీసీ కార్యాలయం తెలిపింది. ఈ మేరకు ఉదయాన్నే టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ గాంధీభవన్‌కు వచ్చినా, మంత్రి దామోదర హాజరుకాలేదు. ఈ వ్యవహారంలో మంత్రి దామోదర విచారణకు హాజరుకాకపోవడం కొత్త చర్చకు దారితీస్తోంది. సీడబ్ల్యూసీ సభ్యుడిగా ఉన్న ఆయన్ను రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు విచారణకు పిలవడం ఏంటని కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో టీపీసీసీ అధ్యక్షుడికి జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న నేతల విషయంలో అనుసరించాల్సిన విధానం గురించి తెలియకపోవడం ఏంటని మంత్రి వర్గీయులు ప్రశ్నిస్తున్నారు. సీడబ్ల్యూసీ సభ్యుడిని విచారించే అధికారం ఎవరికి ఉంటుందో టీపీసీసీ చీఫ్ తెలుసుకొని విచారణకు పిలవాల్సిందని వారు ఎద్దేవా చేస్తున్నారు. మరోవైపు, పార్టీ విషయంలో ఎవరైనా ఒకటేనని, సీఎం అయినా కార్యకర్త అయినా పార్టీ తర్వాతేనని గతంలోనే టీపీసీసీ చీఫ్ స్పష్టం చేసిన విషయాన్ని మహేశ్‌గౌడ్ వర్గీయులు గుర్తు చేస్తున్నారు. అంతర్గత సమస్యల పరిష్కారానికి అందరూ సహకరించాల్సిందేనన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

మంత్రి రాకపోవడంతో అదే దారిలో ఎమ్మెల్యే..


గురువారం మంత్రి దామోదర గాంధీభవన్‌కు రాకపోవడంతో ఆయన కోసం కొంతసేపు వేచి చూసిన మహేశ్‌గౌడ్ చివరకు వెనుదిరిగారు. మంత్రి హాజరుకాకపోవడంతో ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు కూడా విచారణకు రాలేదు. దీంతో ఇద్దరి నుంచి వివరణ తీసుకోవాలన్న టీపీసీసీ ప్రయత్నం తొలిరోజే ముందుకు సాగలేదు.

మంత్రి దామోదరను విచారణకు పిలవడంపై కాంగ్రెస్‌లో చర్చ

సీడబ్ల్యూసీ సభ్యుడైన మంత్రిని టీపీసీసీ చీఫ్ విచారించడంపై అభ్యంతరాలు

గాంధీభవన్‌కు రాని దామోదర.. వెనుదిరిగిన మహేశ్‌గౌడ్

ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు సైతం గైర్హాజరు.. మరోసారి పిలుస్తామన్న టీపీసీసీ





భూ రీసర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం.!

ఖచ్చితమైన డిజిటల్ భూ రికార్డుల వ్యవస్థ ఏర్పాటు

జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

మనోరాబాద్ గ్రామంలో అవగాహన సదస్సు

ఇబ్రహీంపట్నం నవంబర్ 5 ప్రజాజ్యోతి: భూ యజమానుల హక్కులను స్పష్టంగా నిర్ధారించడం భూ రీసర్వే ప్రధాన లక్ష్యమని, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి తెలిపారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా మంచాల మండలం మనోరాబాద్ గ్రామంలో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి అధ్యక్షతన భూ రీసర్వే గ్రామసభ, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... భూ రికార్డులను ఆధునికీకరించడం, భూముల కొలతల్లో ఖచ్చితత్వాన్ని పెంపొందించడం, భూ సరిహద్దు వివాదాలను పరిష్కరించడం, భూ యజమానుల హక్కులను స్పష్టంగా నిర్ధారించడం భూ రీసర్వే ప్రధాన లక్ష్యమని తెలిపారు.

పర్వతాపూర్‌లో అక్రమ నిర్మాణాల జోరు..

అధికారుల మౌనం..!

ప్రధాన రహదారి పక్కనే మూడు అంతస్తులు,పైగా పెంట్‌హౌస్ నిర్మాణం

టౌన్‌ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ ఏది?

నిర్మాణదారుడికి ఎవరి అండదండలు..?

మేడిపల్లి,నవంబర్05 (ప్రజాజ్యోతి)

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి డివిజన్ పర్వతాపూర్ గ్రామ కంఠంలో నిబంధనలకు విరుద్ధంగా భారీ భవన నిర్మాణం జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రధాన రహదారి పక్కనే మూడు అంతస్తులతో పాటు పెంట్‌హౌస్ నిర్మాణం చేపడుతున్నప్పటికీ సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కళ్ల ముందే నిర్మాణం.. అధికారులకెందుకు పట్టదు?

మున్సిపల్ చైన్‌మెన్ల పర్యవేక్షణ ఉన్నప్పటికీ ఇంత భారీ నిర్మాణం కొనసాగుతుండటంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? ఆమోదిత ప్రణాళికకు అనుగుణంగానే పనులు జరుగుతున్నాయా? అన్న అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. చిన్న నిర్మాణాలపైనా స్పందించే అధికారులు, ఈ భవనం విషయంలో మౌనం వహించడం పలు ప్రశ్నలకు తావిస్తోంది.





ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధికి కృషి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

2.50 కోట్ల నిధులతో పాలమాకులలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్

రాజేంద్రనగర్, నవంబర్ 05 (ప్రజా జ్యోతి) ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధికి కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో 2.50 కోట్ల నిధులతో గ్రామంలో చేపట్టిన కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులకు పాలమాకుల గ్రామ సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ తో కలిసి గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.

ప్రభాత్ నగర్ పార్కును కాపాడుతాం

వాకర్లకు అండగా ఉంటాం

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్బీనగర్, నవంబర్ 5 (ప్రజా జ్యోతి) చైతన్యపురి డివిజన్‌లోని ప్రభాత్ నగర్ పార్కును గురువారం ఉదయం మార్నింగ్ వాక్‌లో భాగంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వాకర్లతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పక్కనే నిర్మాణంలో ఉన్న టీమ్స్ ఆసుపత్రి యాజమాన్యం పార్కు వద్ద గేటు ఏర్పాటు చేయనున్నట్లు తెలియడంతో వాకర్లు ఆందోళన వ్యక్తం చేశారు. గేటు ఏర్పాటు చేస్తే వాకింగ్‌కు ఇబ్బందులు ఎదురవుతాయని ఎమ్మెల్యేకు వివరించారు.దీనిపై స్పందించిన సుధీర్‌రెడ్డి పార్కు స్థలాన్ని వాకర్లకే అందుబాటులో ఉంచేలా సంబంధిత అధికారులతో మాట్లాడి గేటు ఏర్పాటు కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పార్కు, పోలీస్‌స్టేషన్, వాటర్ ట్యాంక్ తదితర అవసరాల కోసం స్థలం కేటాయిస్తూ జీఓ ఇచ్చారని, ప్రభుత్వం మారిన తర్వాత దానిని పక్కనపెట్టారని తెలిపారు.ఎమ్మెల్యే హామీపై వాకర్లు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, త్రివేది, పవన్, జయశ్రీ, గట్టు శీను,



రమణారెడ్డి, కాలనీ అధ్యక్షులు బాల్‌రెడ్డి, సుధాకర్, కడియం మోహన్‌రాజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

భూ రీసర్వేతో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం.!

ఖచ్చితమైన డిజిటల్ భూ రికార్డుల వ్యవస్థ ఏర్పాటు

జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

మనోరాబాద్ గ్రామంలో అవగాహన సదస్సు



ఇబ్రహీంపట్నం నవంబర్ 5 ప్రజాజ్యోతి: భూ యజమానుల హక్కులను స్పష్టంగా నిర్ధారించడం భూ రీసర్వే ప్రధాన లక్ష్యమని, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి తెలిపారు. భూ భారతి కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లా మంచాల మండలం మనోరాబాద్ గ్రామంలో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి అధ్యక్షతన భూ రీసర్వే గ్రామసభ, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... భూ రికార్డులను ఆధునికీకరించడం, భూముల కొలతల్లో ఖచ్చితత్వాన్ని పెంపొందించడం, భూ సరిహద్దు వివాదాలను పరిష్కరించడం, భూ యజమానుల హక్కులను స్పష్టంగా నిర్ధారించడం భూ రీసర్వే ప్రధాన లక్ష్యమని తెలిపారు.

అత్యంత ఖచ్చితత్వంతో సర్వే...

ఆధునిక డిజిపిఎస్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి భూములను అత్యంత ఖచ్చితత్వంతో సర్వే చేసి, డిజిటల్ భూ రికార్డులను రూపొందించడం జరుగుతుందని వివరించారు. రీసర్వే ద్వారా భూముల సరిహద్దులను స్పష్టంగా గుర్తించడం వల్ల రైతుల మధ్య భూ వివాదాలు తగ్గుతాయని, భూముల విస్తీర్ణాన్ని కచ్చితంగా నిర్ధారించడంతో పాటు పాత భూ రికార్డులను డిజిటలైజ్ చేసి ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావచ్చని పేర్కొన్నారు.

భూ యాజమాన్య హక్కుల స్పష్టత...

అలాగే భూ యాజమాన్య హక్కుల స్పష్టత, ప్రభుత్వ, ప్రైవేటు భూముల ఆక్రమణల గుర్తింపు, భూముల సబ్‌డివిజన్ వివరాల నమోదు వంటి ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. ఖచ్చితమైన భూ రికార్డులు అందుబాటులో ఉండటం వల్ల రైతులు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందడంతో పాటు బ్యాంకు రుణాలు పొందేందుకు సైతం సౌలభ్యం కలుగుతుందని వివరించారు. రీసర్వే పూర్తయిన అనంతరం నిబంధనల ప్రకారం కొత్త భూ రికార్డులు, పట్టా వివరాలను డిజిటల్ విధానంలో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు.



మనోరాబాద్ గ్రామ భూ వివరాలపై గ్రామసభ...

ఈ సందర్భంగా అధికారులు మనోరాబాద్ గ్రామ భూ వివరాలను గ్రామసభలో వెల్లడించారు. గ్రామ మొత్తం భౌగోళిక విస్తీర్ణం 288 ఎకరాల 07 గుంటలు కాగా, మొత్తం 48 సర్వే నంబర్లు ఉన్నాయి. ఇందులో పట్టా భూమి 267 ఎకరాల 16 గుంటలు, ప్రభుత్వ భూమి 18 ఎకరాల 35 గుంటలుగా వివరించారు. ప్రభుత్వ భూముల్లో ఎండోమెంట్ భూమి 3 ఎకరాలు, ప్రభుత్వ భూమి 10 ఎకరాల 05 గుంటలు, లావణ్య పట్టా భూమి 5 ఎకరాల 30 గుంటలుగా గుర్తించినట్లు తెలిపారు. అదేవిధంగా రీసర్వే చేయవలసిన సబ్‌డివిజన్ నంబర్లు 388 ఉన్నట్లు వెల్లడించారు.

భూ రీసర్వే ప్రక్రియలో రైతులందరి సహకారం...

భూ రీసర్వే ప్రక్రియలో రైతులందరూ చురుకుగా భాగస్వాములై అధికారులకు సహకరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. రైతులు తమ భూములకు సంబంధించిన పాత రికార్డులు, పట్టాదారు పాస్‌బుక్‌లు, ఇతర సంబంధిత పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని, సర్వే సమయంలో తమ భూముల సరిహద్దులు, విస్తీర్ణం, ఇతర వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించుకోవాలని కోరారు. పారదర్శకమైన, ఖచ్చితమైన డిజిటల్ భూ రికార్డుల వ్యవస్థ ఏర్పాటుకు భూ రీసర్వే ఎంతో దోహదపడుతుందని, దీనివల్ల భూ యజమానులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీ ఎస్ఎల్ఆర్ రామ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఆర్డిఓ శ్రీనివాస్ రెడ్డి, మంచాల ఎమ్మార్వో ప్రసాద్ రావు, ఇబ్రహీంపట్నం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే శ్రీనివాస్, మండల సర్వేయర్ ధనశ్రీ, మంచాల మండల లైసెన్స్ సర్వేయర్లు, గ్రామ పాలన అధికారి జంగయ్య, సర్పంచ్ సంజీవ రెడ్డి, మంచాల మండల సిబ్బంది మరియు గ్రామ రైతులు హాజరయ్యారు.

వార్డు మెంబర్ల ఐక్యతే ప్రజా సమస్యలకు పరిష్కారం

మండల వార్డు సభ్యుల ఫోరం కమిటీ అధ్యక్షురాలు కుమ్మెర పవిత్ర జయేందర్ రెడ్డి

కొత్తూరు మండల వార్డు సభ్యుల ఫోరం కమిటీ అధ్యక్షురాలుగా మల్లాపూర్ కుమ్మెర పవిత్ర జయేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు



కొత్తూరు నవంబర్ 05 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు నాగబెల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు కొత్తూరు మండల నూతన కమిటీని నియమించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలంలోని ఓ మినీ ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన వార్డు సభ్యుల మండల కమిటీ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ గ్యార సురేష్, రంగారెడ్డి జిల్లా కో ఇంచార్జ్ మల్లేష్,షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు మామిడిపల్లి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ నియామకాలు చేపట్టారు. కొత్తూరు మండలం నూతన వార్డ్ సభ్యుల ఫోరం అధ్యక్షురాలుగా కుమ్మెర పవిత్ర జయేందర్ రెడ్డి,గౌరవ అధ్యక్షురాలుగా చిర్ర సంతోష మధుసూదన్ రావు, ఉపాధ్యక్షులుగా రాందాస్ నాయక్,వేదాంత చారి, రాములు నాయక్,శ్రీనివాస్ నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా స్వప్న సదా నంద్,ప్రధాన కార్యదర్శిగా బిక్ష్ణ నాయక్,కుమార్,కార్యదర్శిలు ప్రవంతి మైపాల్, మండల కార్యదర్శి పబ్బే స్వర్ణలత జనార్ధన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఫోరం బలోపేతం,వార్డు మెంబర్ల సమస్యల పరిష్కారం, గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తదితర అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా పవిత్ర జయేందర్ రెడ్డి మాట్లాడుతూ..వార్డు మెంబర్లంతా ఐక్యంగా పనిచేస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాలని పవిత్ర జయేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల కమిటీ అధ్యక్షుడు సువర్ణ మురళి నాయక్, నందిగామ మండల కమిటీ అధ్యక్షుడు సురేష్, కొత్తూరు మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా మాదారం బ్రదర్స్

క్యాన్సర్ బాధితుడికి రూ.53 వేల ఆర్థిక సాయం అందజేత

కొత్తూరు నవంబర్ 05 (ప్రజా జ్యోతి) ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని చాటుతూ కొత్తూరు మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ తన బృందంతో కలిసి సేవా హృదయాన్ని చాటుకున్నారు.కొత్తూరు మున్సిపాలిటీ పరిధికి చెందిన జయమ్మ కుమారుడు నవీన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాదారం నరసింహ గౌడ్ స్పందించారు.నవీన్ కుటుంబం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించి తన టీం సభ్యుల సహకారంతో రూ.53,000 వేల ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు.కష్టకాలంలో ఉన్న కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవడం ద్వారా మానవత్వం ఇంకా బతికే ఉందని నిరూపించారు.కేవలం మాటలకే పరిమితం కాకుండా బాధిత కుటుంబానికి తోడుగా నిలవడం పలువురి ప్రశంసలు అందుకుంటోంది.ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచే ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయకమని స్థానికులు అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా మాదారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ.. నవీన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసి ఎంతో బాధ కలిగించింది.ఆపదలో ఉన్న కుటుంబానికి మన వంతుగా అండగా నిలవడం మనందరి బాధ్యత.మానవత్వంతో ప్రతి ఒక్కరూ తమకు తోచిన సహాయం అందిస్తే బాధిత కుటుంబానికి ఎంతో ధైర్యం కలుగుతుంది.నవీన్ త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.భవిష్యత్తులో కూడా అవసరమైన వారికి మా వంతు సహాయ సహకారాలు అందిస్తాం" అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపిటిసి అనురాధ కృష్ణ గౌడ్,నాయకులు మొర్ర జనార్ధన్ రెడ్డి,పేపర్ యాదయ్య,యాసీన్,నాట్కో విష్ణు,తదితరులు పాల్గొన్నారు.



క్రీడాస్ఫూర్తికి ప్రతీకగా ఆవే మరియా పాఠశాల నూతన జెర్సీ ఆవిష్కరణ

ఇంటర్ స్కూల్ పోటీలకు సిద్ధమవుతున్న విద్యార్థులు



ఉప్పల్, నవంబర్ 05 (ప్రజాజ్యోతి) రామంతాపూర్‌లోని ఆవే మరియా పాఠశాల (జదీూజు) విద్యార్థులు రాబోయే ఇంటర్ స్కూల్ క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో నూతన అథ్లెటిక్ జెర్సీని పాఠశాల ప్రాంగణంలో ఘనంగా ఆవిష్కరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ కూరపాటి జయ ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం సభ్యులు, ఉపాధ్యాయులు, క్రీడా బృందాల విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఐక్యత, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు కఠిన శిక్షణతో సాధించిన ఈ నూతన జెర్సీ వారి ఐక్యతకు, అంకిత భావానికి, పాఠశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నామన్న గర్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు ప్రొఫెషనల్ స్పోర్ట్స్ వేర్ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించిన ఈ జెర్సీలో పాఠశాల చిహ్నంతో పాటు 'ఆవే మరియా స్కూల్ ' పేరును ప్రత్యేకంగా ముద్రించారు. ప్రశాంతత, స్థిరత్వానికి ప్రతీకగా నీలం రంగును, జాతీయ రంగులను సైతం జెర్సీలో పొందుపరిచారు. రాబోయే ఇంటర్ స్కూల్ టోర్నమెంట్లలో ఫుట్‌బాల్, క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, బ్యాడ్మింటన్‌తో పాటు వివిధ అథ్లెటిక్స్ పోటీల్లో ఆవే మరియా పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. క్రీడా మైదానంలో సమగ్రత, క్రమశిక్షణ, ఉత్తమ క్రీడా ప్రమాణాలను పాటిస్తూ విజయాలు సాధిస్తారనే నమ్మకం ఉందని ప్రిన్సిపాల్ ఆశాభావం వ్యక్తం చేశారు.

నాగోల్ మోహన్ నగర్‌లో ఘనంగా పారగాన్ షోరూం ప్రారంభం

ఎల్బీనగర్ నవంబర్ 5 (ప్రజా జ్యోతి)



ఎల్బీనగర్ నియోజకవర్గంలోని నాగోల్ మోహన్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన పారగాన్ షోరూంను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు, స్థానిక నాయకులు, శ్రేయోభిలాషులు పాల్గొని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన ఉత్పత్తులు, మెరుగైన సేవలు అందించాలని నిర్వాహకులు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పారగాన్ వైస్ ప్రెసిడెంట్ నకుల్ జోసఫ్ శివ రిటైలర్ రోహిత్ కుమార్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు

పట్టభద్రులు ఓటర్ నమోదుకు ముందుకు రావాలి



ప్రజాజ్యోతి,అమనగల్లు, నవంబర్ 5::-అర్హత కలిగిన పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని అమనగల్ మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీత నర్సింహా ముదిరాజ్ పిలుపునిచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో విద్యావంతులు ఓటరు నమోదు ప్రక్రియపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విద్యావంతుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు నిర్ణీత గడువులోగా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు నమోదు చేసుకోవడం ప్రతి పట్టభద్రుడి బాధ్యత అని, తమ అభిప్రాయాలను ఓటు రూపంలో వ్యక్తం చేసే అవకాశాన్ని ఎవరూ కోల్పోవద్దని అన్నారు. పట్టభద్రులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులకు కూడా ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించి చైతన్యపరచాలని కోరారు.ప్రజాస్వామ్య ప్రక్రియలో విద్యావంతులు చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని యాట గీత నర్సింహా ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు.

దీపావళికి 'ఫీల్స్ లైక్ ఇనార్బిట్' క్యాంపెయిన్ ప్రారంభం



హైదరాబాద్, నవంబర్ 05 (ప్రజా జ్యోతి) : దీపావళి సందర్భంగా ఇనార్బిట్ మాల్స్ 'ఫీల్స్ లైక్ ఇనార్బిట్' పేరుతో సరికొత్త బ్రాండ్ క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు ఇనార్బిట్ మాల్స్ సీఈఓ రజనీష్ మహాజన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చీఫ్ బిజినెస్ ఆఫీసర్ రోహిత్ గోపాలాని తోకలసి అయన మాట్లాడుతూ ఆనందం, ఆత్మీయత, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి గడిపే మధుర క్షణాలను ప్రతిబింబించేలా ఈ ప్రచార కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. గత 22 ఏళ్లుగా ప్రజల జీవితాల్లో ఇనార్బిట్ మాల్స్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. ఈ క్యాంపెయిన్ ద్వారా సందర్శకులతో భావోద్వేగ అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. క్యాంపెయిన్‌లో భాగంగా ప్రత్యేక గీతాన్ని కూడా పరిచయం చేసినట్లు తెలిపారు.

దామరగిద్దలో విద్యుత్ సమస్యకు పరిష్కారం!

24 గంటల నిరంతర సరఫరాకు అధికారుల హామీ

ఎమ్మెల్యే కాలె యాదయ్య చొరవతో కదిలిన విద్యుత్ శాఖ



చేవెళ్ల నవంబర్ 05(ప్రజా జ్యోతి): చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు దామరగిద్దలో విద్యుత్ సమస్య పరిష్కారానికి అడుగులు పడ్డాయి. తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతుండటంతో స్థానికులు, వ్యాపారులు, రైతులు పడుతున్న ఇబ్బందులను స్థానిక కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింహులు, మాజీ సర్పంచ్ రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్త ఎమ్మెల్యే కాలె యాదయ్య దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. ఆయన సూచన మేరకు గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డితో కలిసి కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింహులు, మాజీ సర్పంచ్ రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్త విద్యుత్ శాఖ ఏడీఈ సాయినాథ్, ఏఈ రాజేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దామరగిద్దలో విద్యుత్ సరఫరా తరచూ నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించి 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు వార్డులో నెలకొన్న సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని, నిరంతర విద్యుత్ సరఫరాకు అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య చొరవతో విద్యుత్ సమస్య పరిష్కారానికి మార్గం సుగమం కావడంపై స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డువాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, గ్రామస్తులు దొడ్డి మల్లేష్, సత్తయ్య, అక్కాపురం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పట్టభద్రుడిని కలిసి బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై తిమ్మాపూర్‌లో బీఆర్ఎస్ విస్తృత ప్రచారం





కొత్తూరు నవంబర్ 05 (ప్రజా జ్యోతి) పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా పర్యటించి పట్టభద్రులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కోస్గి భగవద్గీత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అంశాలపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కడంపల్లి శ్రీనివాస్, మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ దేవేందర్ యాదవ్, డోలి రవీందర్, శ్రీనివాస్, చింతగింది రాజేందర్ గౌడ్, జంగగాల కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, వెంకటపురం నాగరాజు, చింతకింది నరసింహ, బండి కృష్ణ, వెంకటేష్ డిష్, వెంకటేష్, శంకర్ రెడ్డి, రాఘవేందర్ యాదవ్, కోస్గి యాదయ్య, జి. నరసింహ, పట్నం చంద్రయ్య, పసుపుల శేఖర్, సిద్దేశ్వర్ గౌడ్, ప్రకాష్, ప్రమోద్, సాయి కిరణ్, హరీష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు జాతీయస్థాయికి ఎదగాలి

క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే





తాండూరు, నవంబర్ 5(ప్రజా జ్యోతి):- తాండూర్ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాల్సిన అవసరం ఉందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి క్రీడాకారులకు సూచించారు. గురువారం రోజు తాండూరు పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన టిసిఎల్ -2026 టిఆర్ ఎస్ యం ఎ క్రికెట్ లీగ్ పోటీలను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వేదికపై నుండి ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువత మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియాకు ఎక్కువ సమయం కేటాయించకుండా క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఆరోగ్యంతో పాటు దేహదారుఢ్యం పెంచడం కోసం క్రికెట్, ఫుట్‌బాల్, వాలీబాల్ వంటి ఆటల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు.శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు, ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకూ సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.అంతే కాకుండా ఆటల పోటీలలో గెలుపోటములను సమానంగా స్వీకరించే అలవాటు చేసుకోవాలన్నారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను, ఆటుపోట్లను ధైర్యంగా ఎదుర్కొనే మనోధైర్యాన్ని తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను గుర్తించి, క్రీడల్లోనూ చదువుల్లోనూ ఉన్నత శిఖరాలకు చేరుకునేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు.టిసిఎల్ -2026 టిఆర్ ఎస్ యంఎ క్రికెట్ లీగ్ పోటీలు ఇంత అద్భుతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ రెడ్డి,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తిరుమలనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

ఉప్పల్,నవంబర్ 05, (ప్రజాజ్యోతి): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా, ఉప్పల్ నియోజకవర్గం, మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ కాలనీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని, చదువే బంగారు భవిష్యత్తుకు పునాది అని అన్నారు. చిన్నప్పటి నుంచే క్రమశిక్షణ, సమయపాలన అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారి మార్గదర్శకత్వంలో ముందుకు సాగాలని, ఎన్ని సవాళ్లు ఎదురైనా ఆత్మవిశ్వాసం, పట్టుదలతో కృషి చేసి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు.

ఈ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి పలు విషయాలపై మాట్లాడి, విద్యార్థుల విద్యాభివృద్ధి, భవిష్యత్తు లక్ష్యాలు, క్రమశిక్షణ మరియు ఉన్నత విద్య ప్రాముఖ్యత గురించి వివరించారు.

అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో గణిత శాస్త్ర బోధనకు ఉపాధ్యాయులు లేరని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సమస్యను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, గుండారపు శ్రీనివాస్ రెడ్డి, గొల్లూరి అంజయ్య, నాయకులు మల్లేష్ గౌడ్,గుమ్మడి జంపాల్ రెడ్డి, ప్రసాద్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, చారి, దేవేందర్ కుమార్, దండెం నరేందర్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





బాణాసంచా దుకాణాలకు తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి

ప్రజాజ్యోతి,అమన్‌గల్లు, నవంబర్ 5::-దీపావళి పండుగ సందర్భంగా ఆమన్‌గల్ పురపాలక సంఘం పరిధిలో బాణసంచా విక్రయించే వ్యాపారులు తప్పనిసరిగా మున్సిపాలిటీ నుంచి తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ పొందాలని మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి సూచించారు. ఈ మేరకు ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ.. పట్టణ పరిధిలో బాణసంచా స్టాళ్లు, దుకాణాలు ఏర్పాటు చేయాలనుకునే వ్యాపారులు ముందుగా మున్సిపాలిటీ అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. దుకాణాల నిర్వహణలో ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా, రక్షణ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అగ్ని ప్రమాదాలకు తావులేకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నిబంధనలకు అనుగుణంగా వ్యాపారాలు నిర్వహించి, దీపావళి పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకునేందుకు వ్యాపారులు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

షాద్ నగర్ నియోజకవర్గ నూతన వార్డ్ సభ్యుల గౌరవ అధ్యక్షురాలుగా చిర్ర సంతోష మధుసూదన్ రావు ఏకగ్రీవంగా ఎన్నిక

కొత్తూరు నవంబర్ 05 (ప్రజా జ్యోతి) కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామ పంచాయతీకి చెందిన వార్డ్ సభ్యురాలు చిర్ర సంతోష మధుసూదన్ రావు షాద్నగర్ నియోజకవర్గం నూతన వార్డ్ సభ్యుల గౌరవ అధ్యక్షురాలుగా చిర్ర సంతోష మధుసూదన్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



ఫాక్స్ సాగర్ సుందరీకరణ పనులతో ఉమా మహేశ్వర కాలనీకి వచ్చే ఇబ్బంది ఏమి లేదు...ఉమా మహేశ్వర కాలనీ వాసులకు మేము అండగా ఉంటాం:

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్ నవంబర్ 5(ప్రజా జ్యోతి) సీఎంసీ కొంపల్లి సర్కిల్ పరిధి ఉమామహేశ్వర కాలనీ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాక్స్ సాగర్ సుందరీకరణ పనులలో హైడ్రా చేపడుతున్న చర్యల్లో భాగంగా ఉమా మహేశ్వర కాలనీ పరిస్థితిపై వస్తున్న పుకార్లను కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కాలనీ వాసులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఫాక్స్ సాగర్ సుందరీకరణ పనులతో ఉమా మహేశ్వర కాలనీకి వచ్చే ఇబ్బంది ఏమి లేదని, అనవసరంగా కాలనీ వాసులు భయాందోళనకు గురి కావొద్దన్నారు. ఉమా మహేశ్వర కాలనీ వాసులకు మేము అందుబాటులో ఉండి అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు రియాజుద్దీన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

జీపీల అభివృద్ధికి వార్డు సభ్యుల తోడ్పాటు అందించాలి

పెంజర్ల ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి

నూతన మండల వార్డు మెంబర్ల ఫోరం ఉపాధ్యక్షుడిగా వేదాంత చారికి సన్మానం



కొత్తూరు నవంబర్ 05 (ప్రజా జ్యోతి) జీపీల అభివృద్ధికి వార్డు సభ్యుల తోడ్పాటు అందించాలని పెంజర్ల ఉప సర్పంచ్ శంతన్ రెడ్డి అన్నారు. కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామానికి చెందిన వేదాంత చారికి నూతన మండల వార్డు మెంబర్ల ఫోరం ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆయనను ఉపసర్పంచ్ శంతన్ రెడ్డి పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండలంలోని వార్డు సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మామిడి భారతమ్మ, కాట్నం రమాదేవి,మైబుజ్జి, ఆర్బాస్,మంద మాధవి, రాముట్ల రాములు,ఏ మాధవి, డి శారద,తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావాల నివారణ జల సంరక్షణపై సమావేశం

వర్క్‌షాప్‌లో సిఎంసి పాల్గొనడం భూగర్భ జలాల పరిరక్షణ ఎస్ టిపి శుద్ధి చేసిన నీటి పునర్వినియోగంపై ప్రత్యేక దృష్టి





శేరిలింగంపల్లి,నవంబర్ 05 (ప్రజాజ్యోతి): ఎల్‌నినో ప్రభావాల నివారణ, జల సంరక్షణ అంశాలపై కృడిఐ హైదరాబాద్,నరేడ్కో తెలంగాణ సంస్థలు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు సహకారంతో నిర్వహించిన వర్క్‌షాప్‌లో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో భూగర్భ జలాల సంరక్షణతో పాటు,ఎత్తైన భవనాలు నిర్మాణ ప్రాజెక్టుల్లో తాగునీటికి అవసరం లేని ఇతర అవసరాల కోసం మురుగునీటి శుద్ధి కేంద్రాల ద్వారా శుద్ధి చేసిన నీటిని వినియోగించడంపై ప్రధానంగా చర్చించారు.ఎల్‌నినో వాతావరణ పరిస్థితుల వల్ల జల వనరులపై కలిగే సంభావ్య ప్రభావాలను అర్థం చేసుకోవడం,భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు నివారణ చర్యలను గుర్తించడం, సమర్థవంతమైన నీటి నిర్వహణ,సంరక్షణ పద్ధతులను అమలు చేయడంపై చర్చలు జరిగాయి.ముఖ్యంగా ఎత్తైన నివాస, వాణిజ్య భవనాలు మరియు నిర్మాణ కార్యకలాపాల్లో తాగునీటికి అవసరం లేని భారీ స్థాయి అవసరాల కోసం శుద్ధి చేసిన మురుగునీటిని వినియోగించడాన్ని ప్రోత్సహించాలని వర్క్‌షాప్‌లో పాల్గొన్న ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. దీనివల్ల మంచినీరు,భూగర్భ జలాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.సుస్థిరమైన నీటి వినియోగ పద్ధతులను ప్రోత్సహించడం, జల భద్రతను బలోపేతం చేయడం,భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరతను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మున్సిపల్ అధికారులు,జల సరఫరా సంస్థలు, రియల్ ఎస్టేట్ డెవలపర్లు,ఇతర భాగస్వామ్య సంస్థలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ఈ వర్క్‌షాప్ స్పష్టం చేసింది.బాధ్యతాయుతమైన నీటి వినియోగం, భూగర్భ జలాల పరిరక్షణ,శుద్ధి చేసిన మురుగునీటి గరిష్ట పునర్వినియోగం ద్వారా సుస్థిర పట్టణ అభివృద్ధి, దీర్ఘకాలిక జల భద్రత సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీఎంసి పునరుద్ఘాటించింది.

ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధికి కృషి

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

2.50 కోట్ల నిధులతో పాలమాకులలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్, నవంబర్ 05 (ప్రజా జ్యోతి) ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధికి కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో 2.50 కోట్ల నిధులతో గ్రామంలో చేపట్టిన కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణం సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి పనులకు పాలమాకుల గ్రామ సర్పంచ్ కట్కూరి కోటేశ్వర్ గౌడ్ తో కలిసి గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాల అభివృద్ధి కొరకు ప్రత్యేకమైన నిధులు కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ప్రతి ఒక్కరికి ఇంటి నిర్మాణం చేయించడం జరుగుతుందన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నూతన త్రాగునీటి పైపులైన్లు, విద్యుత్ దీపాలు లాంటి మౌలిక వసతుల కల్పన కొరకు మొదటి ప్రాధాన్యతనిచ్చి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. శంషాబాద్ మండలంలో పాలమాకుల పెద్ద గ్రామపంచాయతీ అని ఈ గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను నీటిని అంచలంచలుగా అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కుమార్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ ముదిరాజ్, నాయకులు నీరటి రాజు ముదిరాజ్, దండు ఇస్తారి, ప్రభాకర్ గౌడ్, గుడాల కృష్ణ గౌడ్, ప్రభాకర్ యాదవ్, రవీందర్ నాయక్, శ్రీకాంత్ గౌడ్, అశోక్ కుమార్ గౌడ్, యాదగిరి, శివకుమార్ గౌడ్, జర్కి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతాపూర్‌లో అక్రమ నిర్మాణాల జోరు.. అధికారుల మౌనం..!

ప్రధాన రహదారి పక్కనే మూడు అంతస్తులు,పైగా పెంట్‌హౌస్ నిర్మాణం

టౌన్‌ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ ఏది?

నిర్మాణదారుడికి ఎవరి అండదండలు..?

మేడిపల్లి,నవంబర్05 (ప్రజాజ్యోతి) : మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి డివిజన్ పర్వతాపూర్ గ్రామ కంఠంలో నిబంధనలకు విరుద్ధంగా భారీ భవన నిర్మాణం జరుగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రధాన రహదారి పక్కనే మూడు అంతస్తులతో పాటు పెంట్‌హౌస్ నిర్మాణం చేపడుతున్నప్పటికీ సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కళ్ల ముందే నిర్మాణం.. అధికారులకెందుకు పట్టదు?

మున్సిపల్ చైన్‌మెన్ల పర్యవేక్షణ ఉన్నప్పటికీ ఇంత భారీ నిర్మాణం కొనసాగుతుండటంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? ఆమోదిత ప్రణాళికకు అనుగుణంగానే పనులు జరుగుతున్నాయా? అన్న అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. చిన్న నిర్మాణాలపైనా స్పందించే అధికారులు, ఈ భవనం విషయంలో మౌనం వహించడం పలు ప్రశ్నలకు తావిస్తోంది.

ఉన్నతాధికారులు స్పందించాలి!

మున్సిపల్ ఉన్నతాధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నిర్మాణ అనుమతులు, భవన ప్రణాళికను పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనల ఉల్లంఘన నిర్ధారణ అయితే నిర్మాణ పనులు నిలిపివేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై అధికారులు ఇప్పటికైనా స్పందిస్తారా? లేక చూసీచూడనట్లు వ్యవహరిస్తారా? అన్నది వేచి చూడాలి.



కార్మిక వాడల సృష్టికర్త కేం పాండు సేవలు చిరస్మరణీయం -- గూడ ఐలయ్య గౌడ్





కుత్బుల్లాపూర్ నవంబర్ 5(ప్రజా జ్యోతి) కార్మిక వాడల సృష్టికర్త మాజీ మున్సిపల్ చైర్మన్ కీర్తిశేషులు కేం పాండు కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఓబిసి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కార్మిక నాయకుడు కీర్తిశేషులు కేం పాండు వర్ధంతి చింతల్ లో ఘనంగా నిర్వహించారు కేం పాండు విగ్రహానికి పూలమాలలు వేసి నీవాళ్లు అర్పించి ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ కార్మికులు దళిత నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించి ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ఒకప్పుడు అరణ్య ప్రాంతం కేం పాండు చొరవతో కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ ఉన్నప్పుడు హెచ్ఎంటి కంపెనీ స్థాపించడంలో జీడిమెట్ల షాపూర్ నగర్ కుత్బుల్లాపూర్ పారిశ్రామిక అభివృద్ధి కోసం కె యం పండు గారు ఎనలేని కృషి చేశారు పరిశ్రమలతో పాటు వివిధ రాష్ట్రాలు జిల్లాల నుండి వలస వచ్చిన నిరుపేదలకు గూడు ఉండాలని పేదల పక్షాన నిలబడి నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి కార్మిక వాడలను సృష్టించిన కీర్తిశేషులు కేం పాండు చరిత్ర చాలా గొప్పదని అన్నారు నాటి తరం నాయకులు నేటి తరమునాయకులకు కే యం పండు జీవితం ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు తన కుమారుడు శ్రీ వివేకానంద కుత్బుల్లాపూర్ నియోజక వర్గం శాసన సభ్యునిగా ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజా నాయకునిగా తన తండ్రి ఆశయాలను నెరవేరుస్తున్నందుకు వారికి అభినందనలు అన్నారు కీర్తిశేషులు కేం పండుగారి నిస్వార్థ రాజకీయ సేవ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఉత్బుల్లాపూర్ నియోజక వర్గం ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు హెచ్ఎంటి కృష్ణ గౌడ్ రాష్ట్రీయ దళిత సేన అధ్యక్షులు డాక్టర్ అవి జెమ్స్ శంకర్ కార్మిక నాయకులు దళిత నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు

మైనర్‌పై లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష.. బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం

అల్వాల్ నవంబర్ 5 (ప్రజా జ్యోతి) మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన నిందితుడికి మెదక్‌లోని ప్రత్యేక పోక్సో న్యాయస్థానం 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. 2019లో అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 596/2019, సెషన్స్ కేసు నంబర్ 149/2021కు సంబంధించి నవంబర్ 5, 2026న న్యాయస్థానం ఈ తీర్పు వెలువరించింది.పోలీసుల వివరాల ప్రకారం, ఖానాజిగూడలోని అంబేద్కర్ నగర్‌కు చెందిన ఏటికెల రాజశేఖర్ అలియాస్ చిన్న (27) ఈ కేసులో నిందితుడిగా ఉన్నాడు. ఇతనిపై భారతీయ శిక్షాస్మృతిలోని 363, 377, 323, 506 సెక్షన్లతో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 5 రెడ్ విత్ 6 కింద కేసు నమోదు చేశారు.విచారణ అనంతరం న్యాయస్థానం ఐపీసీ సెక్షన్ 363 కింద ఐదేళ్లు, సెక్షన్ 377 కింద ఏడేళ్లు, సెక్షన్ 506 కింద ఏడాది పాటు జైలు శిక్ష విధించింది. అలాగే పోక్సో చట్టంలోని సెక్షన్ 5 రెడ్ విత్ 6 కింద 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. వివిధ సెక్షన్ల కింద మొత్తం రూ.6,500 జరిమానా విధించడంతో పాటు బాధితురాలికి రూ.3 లక్షల పరిహారం మంజూరు చేసింది.సమర్థవంతమైన దర్యాప్తు, పక్కా ఆధారాల సేకరణ, నిరంతర పర్యవేక్షణ, న్యాయస్థానంలో సమర్థవంతమైన వాదనల కారణంగా ఈ కేసులో శిక్ష ఖరారైనట్లు పోలీసులు తెలిపారు.ఈ కేసులో మొదట దర్యాప్తు అధికారిగా ఇన్‌స్పెక్టర్ పి. యాదగిరి, అనంతరం ఏసీపీ ఏ.వి.ఆర్. నరసింహారావు దర్యాప్తు నిర్వహించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రభాకర్ రెడ్డి ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించారు. కోర్టు డ్యూటీ ఆఫీసర్లుగా పి. శ్రీనివాస్, సురేష్, లైజన్ అధికారిగా ఏఎస్ఐ కె. కోటేశ్వరి విధులు నిర్వహించారు.ఈ కేసులో శిక్ష ఖరారుకు కృషి చేసిన దర్యాప్తు అధికారులు, కోర్టు సిబ్బంది, ప్రాసిక్యూషన్ బృందాన్ని అల్వాల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ ఎ. ప్రశాంత్ అభినందించారు.

తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తా: ఎమ్మెల్సీ కోదండరాం



అల్వాల్ నవంబర్ 5 (ప్రజా జ్యోతి) తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఉద్యమకారుల ఆధ్వర్యంలో అల్వాల్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 50వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఉద్యమకారులు వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆనాటి జేఏసీ నేత, తెలంగాణ ఉద్యమకారుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ముఖ్య అతిథిగా హాజరై ఉద్యమకారులకు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు ఎనలేని కృషి చేశారని, ఎన్నో త్యాగాలు చేసి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఉద్యమకారుల హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వం కేకే కమిటీని ఏర్పాటు చేసిందని తెలిపారు. ఉద్యమకారులకు న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని, వారి సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి, లక్ష్మారెడ్డి, పట్లోళ్ల సురేందర్ రెడ్డి, పుట్నాల కృష్ణ, దయాకర్, శోభన్ బాబు, సంతోష్, డోలి సుధీర్, సి.ఎల్. యాదగిరి, ఉదయ్, ఢిల్లీ పరమేష్, మల్లేష్, అనిల్, రాజు, భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఎంటీ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, నవంబర్ 05 (ప్రజాజ్యోతి): హెచ్ఎంటీ నగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వేద పండితులు ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బ్రహ్మోత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

బాణసంచా దుకాణదారులు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

.బోయిన్‌పల్లి ఎస్‌హెచ్ఓ తిరుపతిరాజు



బోయిన్‌పల్లి, నవంబర్ 5 (ప్రజా జ్యోతి): పండుగల నేపథ్యంలో బాణసంచా విక్రయాల సమయంలో ఎలాంటి అగ్నిప్రమాదాలు చోటుచేసుకోకుండా దుకాణదారులు అప్రమత్తంగా ఉండాలని బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ తిరుపతిరాజు సూచించారు.గురువారం సాయంత్రం బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాణసంచా దుకాణాల యజమానులతో ఎస్‌హెచ్ఓ తిరుపతిరాజు, ఎస్ఐ సిబ్బందితో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా నిల్వ, విక్రయాల విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.దుకాణదారులు చెల్లుబాటయ్యే లైసెన్సులు, సంబంధిత అనుమతులు కలిగి ఉండాలని, అనుమతించిన పరిమితికి మించి బాణసంచా నిల్వ చేయరాదని స్పష్టం చేశారు. ప్రతి దుకాణంలో అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పండుగల వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులు దుకాణ యజమానులకు సూచించారు.

పలు అభివృద్ధి పనులను పరిశీలించిన రాగం నాగేందర్ యాదవ్

ప్రజల సమస్య ధ్యేయంగా పనిచేస్తున్న శేరీలింగంపల్లి డివిజన్ మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి, నవంబర్ 05 (ప్రజాజ్యోతి): అభివృద్ధిలో దూసుకుపోతున్న శేరిలింగంపల్లి డివిజన్.. వరద నీటికి శాశ్వత చెక్.. తారానగర్ ముస్లిం గ్రేవ్ యార్డ్ నుండి లింగంపల్లి విలేజ్ సెవెన్ హిల్స్ బిల్డింగ్ వరకు నూతన స్ట్రామ్ వాటర్ డ్రైన్.. పనులను పర్యవేక్షించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.శేరిలింగంపల్లి డివిజన్... తారానగర్ ముస్లిం స్మశాన వాటిక నుండి లింగంపల్లి విలేజ్ మెయిన్ రోడ్డు సెవెన్ హిల్స్ బిల్డింగ్ వరకు సుమారుగా రూ.3.10 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే నాలా విస్తీర్ణంలో భాగంగా స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సిఎంసి ఇంజనీరింగ్ విభాగం డిఈ ఆనంద్,ఏఈ భాస్కర్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా డ్రైన్ నిర్మాణానికి సంబంధించిన మార్గం, నాణ్యతా ప్రమాణాలు,పనులను వేగవంతంగా పూర్తి చేసే అంశాలపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. వర్షాకాలంలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ముంపు సమస్యకు ఈ డ్రైన్ నిర్మాణం శాశ్వత పరిష్కారం చూపుతుందని తెలిపారు.అనంతరం లింగంపల్లి విలేజ్, వెంకట్ రెడ్డి కాలనీలో నెలకొన్న పలు సమస్యలపై స్థానిక వాసులు కార్పొరేటర్ ని విన్నవించుకోగా వారు తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ఎలాంటి రాజీ ఉండదని అన్నారు. తారానగర్ ముస్లిం స్మశాన వాటిక నుండి లింగంపల్లి విలేజ్ మెయిన్ రోడ్డు 7 హిల్స్ బిల్డింగ్ వరకు చేపట్టబోయే ఈ రూ. 3.10 కోట్ల డ్రైన్ పనుల వల్ల దీర్ఘకాలికంగా ఉన్న వరద నీటి సమస్య తొలగిపోతుందని పనులను నాణ్యతతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, జయంత్ కుమార్ సార్, ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, నీలి జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, అజీమ్, కృష్ణ ముదిరాజ్, సురేష్ రాథోడ్, అందెల కిరణ్, రఘు యాదవ్, భరత్ గౌడ్,రేవంత్,ఈశ్వర్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లోని గూడ గ్రామంలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, నవంబర్ 05 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పిల్లోని గూడ గ్రామంలో 30 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు గ్రామ సర్పంచ్ పానుగంటి స్వర్ణలత నరసింహతో కలిసి గురువారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసి గ్రామంలో మౌలిక వసతులు సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వీధి దీపాలు తాగునీటి సమస్య లేకుండా నూతన పైప్ లైన్లను వేసి అభివృద్ధి చేస్తుందన్నారు ఇప్పటివరకు గ్రామంలో అనేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ఈరోజు 30 లక్షల నిధులతో సిసి రోడ్డు గసులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు గ్రామంలో మిగిలి ఉన్న పనులు అంటిని అంచలంచలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిల్లి శ్రీశైలం ముదిరాజ్, సర్పంచుల సంఘం అధ్యక్షులు కోటేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్,నాయకులు నీరటీ రాజు, వార్డు సభ్యులు విజయలక్ష్మి,దివ్య శ్యామల, పార్టీ నాయకులు నరసింహ, జుర్కి రమేష్ పటేల్, సుధాకర్, మహేష్, గణేష్, కిష్టయ్య, దశరథ్, శ్రీకాంత్ గౌడ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

హబ్సీగూడ ప్రభుత్వ పాఠశాలలో ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్

లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో హబ్సీగూడ స్ట్రీట్ నంబర్ 1లో ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్

ముఖ్య అతిథిగా హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి





ఉప్పల్ నవంబర్05,(ప్రజాజ్యోతి): లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో హబ్సీగూడ డివిజన్ స్ట్రీట్ నంబర్ 1లోని ప్రభుత్వ పాఠశాల లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు యశోదా హాస్పిటల్, డాక్టర్ ఆర్యాస్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వారి సహకారంతో విద్యార్థులకు వివిధ రకాల కంటి పరీక్షలు, దంత పరీక్షలు నిర్వహించి, మెడిసిన్ అందజేశారు. లయన్స్ క్లబ్ వారి ఆహ్వానం మేరకు ఈ మెడికల్ క్యాంపునకు హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి విచ్చేయగా.. కమిటీ సభ్యులు ఆయనకు శాలువా కప్పి ఆహ్వానించారు. అనంతరం, విద్యార్థులకు మెడికల్ పరికరాలను అందజేశారు. ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్న లయన్స్ క్లబ్ వారిని ఆయన అభినందించారు. సేవా కార్యక్రమాలు నిర్వహించడం లో లయన్స్ క్లబ్ ఎప్పుడూ ముందుంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి , లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఖలీం కృష్ణా రెడ్డి , ఉప్పల్ కాంగ్రెస్ నాయకురాలు పావని రెడ్డి కాంగ్రెస్ నేతలు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

“బస్తీ బాట” లో కాంగ్రెస్ యువ నాయకులు

ఆకారపు అరుణ్ పటేల్

ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు





ఉప్పల్ నవంబర్ 05, (ప్రజాజ్యోతి):ఉప్పల్ నియోజకవర్గం వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీ, వాసవి నగర్ వీధి నంబర్ 2 కాలనీల లో యువనాయకుడు ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యం లో బస్తీ బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలను స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. కొత్త డ్రైనేజ్ పైప్ లైన్ మరమ్మతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన అనుమతులు తీసుకొని వీలైనంత త్వరగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించే లా చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది.ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో వాటర్ డిపార్ట్మెంట్ మేనేజర్ రవీందర్ రెడ్డి సూపర్వైజర్ వినయ్. లైన్మెన్ రాజారాం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ శ్రీనివాస్ చారి కిషోర్ అరుణ్ సాయి సతీష్ సునీల్ నవీన్ సాయిరాం శంభు శోభ శివ అశోక్ చోటా రాజేష్ స్థానిక నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.ప్రజల మధ్యకు వెళ్లి.. ప్రజల సమస్యలు తెలుసుకొని.. పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయడమే మా లక్ష్యం!

తాండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

మదన్ పల్లి పాత తండాలో 25 లక్షల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, నవంబర్ 05 (ప్రజా జ్యోతి) తాండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట చేసిందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదనపల్లి పాత తండా గ్రామంలో 25 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు గురువారం గ్రామ సర్పంచ్ నీలం మోహన్ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపన చేశారు.అనంతరం గ్రామ సర్పంచ్ సొంత నిధులతో నిర్మిస్తున్న గ్రామ ముఖ ద్వారం కమాన్ కు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తాండల అభివృద్ధికి పెద్దపీట వేసి గ్రామంలో మౌలిక వసతులు సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వీధి దీపాలు తాగునీటి సమస్య లేకుండా నూతన పైప్ లైన్లను వేసి అభివృద్ధి చేస్తుందన్నారు ఇప్పటివరకు గ్రామంలో అనేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ఈరోజు 25 లక్షల నిధులతో సిసి రోడ్డు గనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు గ్రామంలో మిగిలి ఉన్న పనులు అంటిని అంచలంచలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నేనావత్ లాల్ సింగ్ నాయక్,మాజీ సర్పంచ్ వంక్డావత్ రవీందర్ నాయక్,వార్డు సభ్యులు వంక్డావత్ జీవన్, కోడవత్ సక్రీ,నేనావత్ పిక్లి హనుమంతు నాయక్,జర్పుల ఝుమ్మ హేమ్య నాయక్,విస్లావత్ మారు బాబ్య నాయక్,ముడావత్ చందర్ నాయక్, కేతావత్ కుమార్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి చేయూత.. అభివృద్ధికి బాట!

బస్తేపూర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

దామరగిద్దలో రూ.48 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల నవంబర్ 05(ప్రజా జ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడంతో పాటు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా చేవెళ్ల మండలం బస్తేపూర్ గ్రామం, చేవెళ్ల మున్సిపాలిటీ 9వ వార్డు దామరగిద్దలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా బస్తేపూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను గ్రామ సర్పంచ్ బమిని లక్ష్మీతో కలిసి పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మరింత ప్రయోజనం చేకూర్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు దామరగిద్దలో రూ.48 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులకు మున్సిపల్ చైర్పర్సన్ సమత వెంకట్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ తాళ్లపల్లి నర్సింలు, మాజీ సర్పంచ్ మధుసూదన్ గుప్తాతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయితే స్థానికులకు మెరుగైన రహదారి సౌకర్యం కలగడంతో పాటు డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, పిఎసిఎస్ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, ధవల్గారి గోపాల్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చాన్ పాషా, లావణ్య శంకర్, ఫరిన్ ఖదీర్ పాషా, సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, బస్సు ఎప్పుడు ఉప సర్పంచ్ నామ అమర్నాథ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, వెంకటేశం గుప్తా, భీమయ్య, మోహన్ రెడ్డి, జాంగిర్, కేసారం శ్రీనివాస్, ఓబీసీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ మల్లేష్, చేవెళ్ల మున్సిపల్ మైనార్టీ అధ్యక్షుడు అజీమ్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ సత్తయ్య, బుర్ల మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జనార్ధన్, పాండు యాదవ్, రేషన్ డీలర్ జ్యోతి శ్రీశైలం, రవీందర్, పవన్, రాజు, రామచంద్రయ్య, ప్రవీణ్, ఆయా గ్రామాల ప్రజలు వార్డు ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బొమ్మల ఆశ చూపి.. బాలికపై అఘాయిత్యయత్నం!

చేవెళ్ల జర్నలిస్టు కాలనీలో ఘటన

తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు

చేవెళ్ల నవంబర్ 05(ప్రజా జ్యోతి): బొమ్మలు ఇస్తానని ఆశ చూపి మైనర్ బాలికను తన వెంట తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తించేందుకు యత్నించిన ఘటన చేవెళ్లలో కలకలం రేపింది. చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని జర్నలిస్టు కాలనీలో ఈ ఘటన చోటుచేసుకుంది. బాలిక ప్రతిఘటించడం, అదే భవనంలోని ఓ మహిళ అప్రమత్తమై నిందితుడిని నిలదీయడంతో చిన్నారికి ప్రమాదం తప్పింది. ఘటనపై బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 4న ఉదయం బాలిక తల్లిదండ్రులు పనికి వెళ్లడంతో ఆమె తన తమ్ముడితో కలిసి ఇంటి వద్ద ఉంది. మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో అదే కాలనీకి చెందిన వీరముష్టి నరేష్ (45) బొమ్మలు ఇస్తానని నమ్మించి ఇద్దరు చిన్నారులను తన వెంట తీసుకెళ్లాడు. అనంతరం బాలికను బలవంతంగా పట్టుకుని ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించేందుకు యత్నించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ క్రమంలో బాలిక ప్రతిఘటించడంతో అదే భవనంలోని పై అంతస్తులో ఉన్న ఓ మహిళ ఈ విషయాన్ని గమనించింది. వెంటనే అక్కడికి చేరుకుని నిందితుడిని మందలించడంతో బాలికను వదిలిపెట్టాడు. అనంతరం ఇద్దరు చిన్నారులు ఇంటికి చేరుకున్నారు. సాయంత్రం తల్లిదండ్రులు ఇంటికి వచ్చిన తర్వాత బాలిక జరిగిన విషయాన్ని వివరించింది. దీంతో బాలిక తల్లి చేవెళ్ల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

సీఐ కట్టా నరేందర్ రెడ్డి

పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని చేవెళ్ల పోలీస్ ఇన్‌స్పెక్టర్ కట్టా నరేందర్ రెడ్డి సూచించారు. చిన్నారులను ఒంటరిగా వదిలిపెట్టవద్దని, అపరిచితులు ఇచ్చే వస్తువులు, ఆశ చూపే మాటల పట్ల అప్రమత్తంగా ఉండేలా పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక చొరవ!

ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న అడ్డంకుల తొలగింపు.. మరోచోట యూటర్న్ ఏర్పాటుకు సన్నాహాలు.

వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి.రమేష్

అబ్దుల్లాపూర్ మెట్టు / నవంబర్ 5 (ప్రజాజ్యోతి): హయత్‌నగర్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న చర్యలు స్థానిక ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. నిత్యం రద్దీగా ఉండే హయత్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు కలిగిస్తున్న అడ్డంకులను గుర్తించి వాటి తొలగింపునకు పోలీసులు ప్రత్యేక చొరవ చూపుతున్నారు. సమస్యలను గుర్తించడమే కాకుండా క్షేత్రస్థాయిలో పరిష్కార చర్యలు చేపట్టడం విశేషం. హయత్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్ పక్కన కుంట్లూరు వెళ్లే రహదారి మూలమలుపులో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ అంబ్రెల్లా వాహనాల రాకపోకలకు, పాదచారుల నడకకు అడ్డంకిగా మారింది. దీనిని గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు జేసీబీ సహాయంతో తొలగించి, సమీపంలోని వెటర్నరీ ఆసుపత్రి గేటు పక్కన మరోచోట ఏర్పాటు చేశారు. దీంతో రహదారిపై ఏర్పడుతున్న ఇబ్బందులను తగ్గించే దిశగా తొలి అడుగు వేశారు.

మూలమలుపు సమస్యపైనా దృష్టి

ఈ సందర్భంగా వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి.రమేష్ మాట్లాడుతూ.. హయత్‌నగర్ విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న ఆర్టీసీ బస్టాండ్ నుంచి జిల్లా బస్సులు, నగర బస్సులు నిత్యం విజయవాడతో పాటు వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటాయని తెలిపారు.ఈ నేపథ్యంలో కుంట్లూరు రోడ్డు మూలమలుపు వద్ద ట్రాఫిక్ అంబ్రెల్లా కారణంగా ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు గుర్తించి దానిని మరోచోటికి మార్చినట్లు వివరించారు. అదేవిధంగా మూలమలుపు వద్ద వాహనాల రాకపోకలకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభం, చెట్టును తొలగించేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడమే లక్ష్యమని పేర్కొన్నారు.

రాంగ్‌రూట్‌కు చెక్.. మరోచోట యూటర్న్!

హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న యూటర్న్ వద్ద కొందరు వాహనదారులు నిబంధనలకు విరుద్ధంగా బజాజ్ ఎలక్ట్రానిక్స్ వైపు రాంగ్‌రూట్‌లో ప్రయాణిస్తూ ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రస్తుతం ఉన్న యూటర్న్‌ను మూసివేసి, ఎల్బీనగర్ వైపు వెళ్లే మార్గంలో అనువైన మరోచోట యూటర్న్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ వెల్లడించారు.

ఇక వెటర్నరీ ఆసుపత్రి ముందు ఉన్న అమ్మవారి చిన్న ఆలయం కూడా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సంబంధించి పరిశీలనలోకి వచ్చే అవకాశముంది.దీనిపై అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది వేచి చూడాలి.

క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారమే లక్ష్యం

ట్రాఫిక్ అంబ్రెల్లా తొలగింపుతో ప్రారంభమైన ఈ చర్యలు, విద్యుత్ స్తంభం, చెట్టు తొలగింపు, యూటర్న్ మార్పు వంటి ప్రతిపాదనలు పూర్తిస్థాయిలో కార్యరూపం దాలిస్తే హయత్‌నగర్‌లో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు పాదచారుల రాకపోకలకు కూడా వెసులుబాటు కలిగే అవకాశం ఉంది. ప్రజల ఇబ్బందులను గుర్తించి క్షేత్రస్థాయిలో స్పందిస్తున్న వనస్థలిపురం ట్రాఫిక్ పోలీసుల చొరవపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇదే తరహాలో రహదారులపై ఉన్న ఇతర సమస్యలను కూడా గుర్తించి పరిష్కరిస్తే ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరనుంది.

కాలుష్య నివారణకు ఈవీలే శరణ్యం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూర్ మండలం తిమ్మాపూర్‌లో 'ఈడెన్ ఈవీ' పరిశ్రమ ప్రారంభం

షాద్‌నగర్ పారిశ్రామికవాడలో తొలి ఎలక్ట్రిక్ వాహనాల తయారీ యూనిట్





రంగారెడ్డి జిల్లా ప్రత్యేక ప్రతినిధి, నవంబర్ 5 (ప్రజా జ్యోతి): పెరిగిపోతున్న వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వినియోగమే ఏకైక మార్గమని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. పారిశ్రామిక హబ్‌గా రూపుదిద్దుకుంటున్న రంగారెడ్డి జిల్లా కొత్తూర్ మండలం తిమ్మాపూర్‌లో నూతనంగా నెలకొల్పిన 'ఈడెన్ ఈవీ' ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పరిశ్రమను గురువారం ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రస్తుతం ఢిల్లీ, హైదరాబాద్ వంటి మహానగరాల్లో వాయు కాలుష్యం తీవ్ర రూపం దాల్చిందని, పెట్రోల్, డీజిల్ వాహనాల ఉద్గారాలే ఇందుకు ప్రధాన కారణమని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాల మేలు కోరి ప్రతి ఒక్కరూ పర్యావరణహిత విద్యుత్ వాహనాల వైపు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోనే మొట్టమొదటి ఈవీ వాహనాల తయారీ పరిశ్రమ ఏర్పాటు కావడం గర్వకారణమని, ఇది స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంతో పాటు ప్రాంతీయ పారిశ్రామిక పురోగతికి ఊతమిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ఎల్లవేళలా ప్రోత్సాహం అందిస్తుందని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా యూనిట్ నిర్వాహకులు బి. రవికుమార్, వేమూరి ప్రతాప్, శ్రీనివాస్ రెడ్డిలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈవీల వాడకంతో ఇంధన వ్యయం భారీగా తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. ఆహ్వానాన్ని మన్నించి యూనిట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను నిర్వాహకులు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శివశంకర్ గౌడ్, స్థానిక నాయకులు కృష్ణారెడ్డి, సామాజికవేత్త కేకే కృష్ణ, మాజీ జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వాడలో మొదటి ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమకు శ్రీకారం..!

తిమ్మాపూర్‌లో "ఇడెన్ ఈవీ" ఫ్యాక్టరీ యూనిట్ ప్రారంభం

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేతుల మీదుగా శ్రీకారం..

ప్రాంతంలోనే తొలి ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమగా గుర్తింపు

కాలుష్య నివారణకు విద్యుత్ వాహనాల వినియోగం ఎంతో కీలకం





కొత్తూరు నవంబర్ 05 (ప్రజా జ్యోతి) పారిశ్రామిక అభివృద్ధికి చిరునామాగా ఎదుగుతున్న షాద్‌నగర్ నియోజకవర్గంలో మరో కొత్త పరిశ్రమకు శ్రీకారం చుట్టారు. కొత్తూర్ మండలం తిమ్మాపూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఈడెన్ ఈవీ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పరిశ్రమను గురువారం షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. నియోజకవర్గంలోనే తొలి ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమ ఏర్పాటు కావడం సంతోషకరమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం ఢిల్లీ, హైదరాబాద్ వంటి మహానగరాల్లో వాహనాల కాలుష్యం తీవ్ర సమస్యగా మారిందని అన్నారు. పెట్రోల్, డీజిల్ వాహనాల నుంచి వెలువడే కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ఎంతో అవసరమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వాహనదారులు విద్యుత్ వాహనాల వైపు అడుగులు వేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కాలుష్యరహిత రవాణా వ్యవస్థకు ఎలక్ట్రిక్ వాహనాలు దోహదపడతాయని తెలిపారు. షాద్‌నగర్ ప్రాంతంలో ఇలాంటి పరిశ్రమ ఏర్పాటు కావడం స్థానికంగా పారిశ్రామిక అభివృద్ధికి, ఉపాధి అవకాశాల కల్పనకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, మరిన్ని పరిశ్రమలు ఈ ప్రాంతానికి రావాలని ఆకాంక్షించారు. తన చేతుల మీదుగా తొలి ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమను ప్రారంభించడం ఆనందంగా ఉందని పేర్కొంటూ యూనిట్ నిర్వాహకులు బి. రవికుమార్, వేమూరి ప్రతాప్, శ్రీనివాస్ రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా పరిశ్రమ నిర్వాహకుల్లో ఒకరైన రవికుమార్ మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. భవిష్యత్తులో రవాణా రంగంలో విద్యుత్ వాహనాల వినియోగం మరింత పెరుగుతుందని, పెట్రోల్, డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యుత్ వాహనాల వినియోగం ద్వారా ఇంధన ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడవచ్చని తెలిపారు.

తమ ఆహ్వానాన్ని మన్నించి పరిశ్రమను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే శివశంకర్ గౌడ్, సామాజికవేత్త కేకే కృష్ణ, మాజీ జెడ్పీటీసీ దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్లు ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి

పట్టభద్రులందరూ ఫారం-18 ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి

గగన్ పహాడ్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువతీ, యువకులకు ఫారం-18 పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి





రాజేంద్రనగర్, నవంబర్ 05 (ప్రజా జ్యోతి) గ్రాడ్యుయేట్లు ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి అన్నారు.

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం గగన్ పహాడ్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువతీ, యువకులకు ఫారం-18 పత్రాలను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్క పట్టభద్రుడు తమ ఓటు హక్కు ఉచిత రిజిస్ట్రేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మీ ఓటు మీ హక్కు – ప్రజాస్వామ్యంలో మీ భాగస్వామ్యం అని, తెలంగాణ శాసన మండలి గ్రాడ్యుయేట్ ఎన్నికల కోసం అర్హులైన పట్టభద్రులందరూ వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రోళ్ల యాదయ్య,విజయ్, సతీష్ యాదవ్, రవి,రాజు,హనుమంత్,సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వేల రూపాయల వాటర్ బిల్లులతో పేదలపై భారం మోపొద్దు

.అధిక బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలి: డా. ఎర్రోళ్ల శ్రీనివాస్



బోయిన్ పల్లి, నవంబర్ 5.(ప్రజా జ్యోతి): అధిక మొత్తంలో జారీ చేసిన మంచినీటి బిల్లులతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని బీఆర్ఎస్ నాయకుడు డా. ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బలంరాయ్, అంబేద్కర్ నగర్ ప్రాంతాలకు చెందిన బస్తీ మహిళలు తమ వాటర్ బిల్లుల సమస్యలను వివరించేందుకు గురువారం ఆయన నివాసానికి వెళ్లి వినతిపత్రం అందజేశారు.ఒక్కో ఇంటికి రూ. 55,597, రూ. 24,885, రూ. 48,100 చొప్పున భారీ మొత్తంలో నీటి బిల్లులు రావడంతో పేద కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయని మహిళలు తమ గోడును వెళ్లబోసుకున్నారు.వారి సమస్యలపై వెంటనే స్పందించిన ఎర్రోళ్ల శ్రీనివాస్ సంబంధిత కంటోన్మెంట్ వాటర్ బోర్డు అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. సామాన్య ప్రజలకు ఇంత భారీ మొత్తంలో బిల్లులు జారీ చేసి ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదని, వెంటనే వాటిని ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నగరంలోని కుటుంబాలకు ఉచిత మంచినీటి సదుపాయం కల్పించామని గుర్తుచేశారు. అదే తరహాలో కంటోన్మెంట్ ప్రాంతంలోని బస్తీ ప్రజలకు కూడా ఉచితంగా తాగునీరు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు భారంగా మారిన అధిక వాటర్ బిల్లుల సమస్యను వెంటనే పరిష్కరించి, బిల్లులు చెల్లించాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు.పేద ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అధిక బిల్లుల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని బస్తీ మహిళలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏ.ఎల్. ఆనంద్, ఉదయ్ యాదవ్, బట్టు నవీన్ కుమార్, సంపత్, సంజయ్ యాదవ్, రాజు ముదిరాజ్, శశాంక్ రాయ్, ఆనియన్ శేఖర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వాల్మీకిల ఆత్మ భవనానికి రూ.1.50 కోట్లు కేటాయింపు

సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపిన వాల్మీకి సంఘం నేతలు



తలకొండపల్లి,నవంబర్ 05 (ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వాల్మీకి ల ఆత్మభవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1 కోటి 50 లక్షలు కేటాయించిందని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గుజ్జుల మహేష్ గురువారం తెలిపారు.వాల్మీకి ఆత్మ భవనానికి నిధులు కేటాయించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డికి,బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ కి వాల్మీకి సంఘం నాయకుల తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.వాల్మీకి సమాజం ఎన్నో ఏళ్లుగా ఆత్మభవనం కోసం ఎదురుచూస్తోందని,ఈ నిర్ణయంతో వాల్మీకుల చిరకాల కోరిక నెరవేరనుందని అన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కి వాల్మీకి సమాజానికి అండగా నిలిచారని కొనియాడారు.బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు.వాల్మీకుల ఆత్మగౌరవం,ఐక్యత కోసం ఆత్మభవనం ఎంతో ఉపయోగపడుతుందని,త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభం కావాలని కోరారు.ఆత్మభవనం వస్తే వాల్మీకి సమాజానికి ఒక శాశ్వత వేదిక దొరుకుతుందని నాయకులు అన్నారు.సమాజ సమావేశాలు,విద్యా,ఉద్యోగ ,సాంస్కృతిక కార్యక్రమాలు,పెళ్లిళ్లు, పేద విద్యార్థులకు మార్గదర్శకం వంటి ఎన్నో కార్యక్రమాలకు ఈ భవనం కేంద్రంగా మారుతుందని తెలిపారు.ఇది కేవలం ఒక భవనం కాదని,వాల్మీకుల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వాల్మీకి బోయలందరూ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారని,ప్రభుత్వానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.భవన నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని,నాణ్యత విషయంలో రాజీ పడవద్దని కోరారు.వాల్మీకి యువతలో చైతన్యం పెంచడానికి,సమాజాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఈ భవనం ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

తలకొండపల్లి పీఏసీఎస్ చైర్మన్ పదవి బీసీలకే కేటాయించాలి

22 ఏళ్లుగా రెడ్డి సామాజిక వర్గానికే పీఏసీఎస్ పదవా...?..ఇప్పటికైనా మార్పు జరిగేనా..?

తలకొండపల్లి పీఏసీఎస్ చైర్మన్ పదవి బీసీలకు రాని యడల ఆందోళన చేపడతాం

తలకొండపల్లి మండల బిసి సంక్షేమ సంఘం చైర్మన్ గుజ్జరి రాఘవేందర్



తలకొండపల్లి,నవంబర్ 05 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి పీఏసీఎస్ చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీలకు అడుగడుగున అన్యాయం జరుగుతోందని బీసీ సంక్షేమ సంఘం చైర్మన్ గుజ్జరి రాఘవేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో గుజ్జరి రాఘవేందర్ మాట్లాడుతూ...గత రెండు దశాబ్దాలకు పైగా జనరల్ కేటగిరి వారే తలకొండపల్లి మండల పీఏసీఎస్ పీఠాన్ని ఏలుతున్నారని,బీసీలను పక్కన పెడుతున్నారని మండిపడ్డారు.తలకొండపల్లి మండలంలో బీసీలవే ఎక్కువ ఓట్లు ఉన్నయని,సేవ మాది...కానీ పదవులు మాత్రం ఇతరులకా? ఇదెక్కడి న్యాయం?" అని ప్రశ్నించారు.42 శాతం బీసీలకు కేటాయిస్తానన్న ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ విషయంలో తలకొండపల్లిలో పక్కదోవ పటిస్తున్నట్లు ఆరోపించారు.ఈసారైనా తలకొండపల్లి పీఏసీఎస్ చైర్మన్ పదవిని బీసీకి కేటాయించాలని,లేకపోతే బీసీలందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.తలకొండపల్లి మండలంలో బీసీ జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ,సహకార రంగంలో వారికి ఇప్పటివరకు సరైన ప్రాతినిధ్యం దక్కలేదని రాఘవేందర్ ఆవేదన వ్యక్తం చేశారు.పీఏసీఎస్ అంటే కేవలం ఒక పదవి కాదని,రైతులకు ఎరువులు,విత్తనాలు,పంట రుణాలు అందించే కీలక వ్యవస్థ అని అన్నారు.బీసీ రైతుల కష్టాలు,సమస్యలు బీసీ నాయకుడికే బాగా తెలుస్తాయని,అందుకే ఈసారి బీసీకి అవకాశం ఇవ్వాలని కోరారు.పదవి వస్తే పారదర్శకంగా పని చేసి,ప్రతి రైతుకు సమానంగా సేవలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు.బీసీలందరూ ఇప్పుడు ఐక్యంగా ఉన్నారని,ఇది ఒక కులం డిమాండ్ కాదని,మొత్తం బీసీ సమాజం డిమాండ్ అని స్పష్టం చేశారు.ప్రభుత్వం సామాజిక న్యాయం కోసం కట్టుబడి ఉందని చెబుతుందని,ఆ మాటను తలకొండపల్లి నుంచే ఆచరణలో చూపించాలని కోరారు.బీసీ యువతలో రాజకీయ చైతన్యం పెరుగుతోందని,వారికి అవకాశం ఇస్తే మండలం అభివృద్ధి చెందుతుందని అన్నారు.తలకొండపల్లి పీఏసీఎస్ చైర్మన్ పదవిని బీసీలకు కేటాయించని యెడల బీసీల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు తిరుమణి శ్రీశైలం గౌడ్,జోలం వెంకటయ్య,బాల కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు మండల వార్డు సభ్యుల ఫోరం ఉపాధ్యక్షుడిగా బీటెక్ రాందాస్ నాయక్



కొత్తూరు నవంబర్ 05 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర వార్డు మెంబర్ల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు నాగబెల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు కొత్తూరు మండల నూతన కమిటీని నియమించారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలంలోని ఓ మినీ ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన వార్డు సభ్యుల మండల కమిటీ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ గ్యార సురేష్,రంగారెడ్డి జిల్లా కో ఇంచార్జ్ మల్లేష్,షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు మామిడిపల్లి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో కొత్తూరు మండల వార్డు సభ్యుల ఫోరం ఉపాధ్యక్షుడిగా బీటెక్ రాందాస్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండలంలోని అన్ని గ్రామాల వార్డు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వార్డ్ సభ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని,అందరికీ సహాయ సహకారాలు అందిస్తూ,ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.

పటాకుల దుకాణాలకు అనుమతి ఉండాల్సిందే!

లైసెన్స్ లేకుంటే షాపులు బంద్..

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

దీపావళి వేళ వ్యాపారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి

చేవెళ్ల నవంబర్ 05 (ప్రజా జ్యోతి):దీపావళి పండుగ వేళ బాణాసంచా విక్రయాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ బి. యాదగిరి హెచ్చరించారు. మున్సిపాలిటీ పరిధిలో పటాకుల దుకాణాలు ఏర్పాటు చేసే వ్యాపారులు తప్పనిసరిగా తాత్కాలిక ట్రేడ్ లైసెన్స్ పొందాలని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా దుకాణాలు నిర్వహిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

దుకాణాల వద్ద భద్రతా ఏర్పాట్లు తప్పనిసరి

బాణాసంచా విక్రయించే ప్రతి దుకాణం వద్ద నీటి బకెట్లు, ఇసుక బకెట్లు, అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో, జనసమ్మర్ధ ప్రాంతాల్లో దుకాణాలు ఏర్పాటు చేయరాదన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యాపారులకు సూచించారు.

పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే పటాకులు కాల్చాలని కమిషనర్ కోరారు. ఇరుకైన సందులు, నివాస గృహాలు, విద్యుత్ పరికరాలు, ఇంధన నిల్వల సమీపంలో బాణాసంచా కాల్చరాదన్నారు. పిల్లలు పెద్దల పర్యవేక్షణలోనే పటాకులు కాల్చాలని సూచించారు. ప్రమాదాలు నివారించేందుకు నీటితో నింపిన బకెట్లను దగ్గర ఉంచుకోవాలన్నారు. నూలు దుస్తులు ధరించాలని, నైలాన్, వదులుగా ఉండే దుస్తులకు దూరంగా ఉండాలని తెలిపారు. భద్రతా ప్రమాణాలు పాటిస్తూ దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని చేవెళ్ల ప్రజలు, వ్యాపారులకు మున్సిపల్ కమిషనర్ యాదగిరి కోరారు.



ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై దాడి.. నిందితుడికి జైలుశిక్ష

సెంటర్ పాయింట్ వద్ద విధుల్లో ఉన్న పోలీసుపై పిడిగుద్దులు.. నిందితుడు రిమాండ్

బోయిన్ పల్లి, నవంబర్ 5.(ప్రజా జ్యోతి): ట్రాఫిక్ నియంత్రణ విధుల్లో ఉన్న కానిస్టేబుల్‌పై దాడికి పాల్పడిన వ్యక్తిని బోయిన్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. న్యాయస్థానం ఆదేశాల మేరకు నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నవంబర్ 4వ తేదీ రాత్రి సుమారు 8.15 గంటల సమయంలో బేగంపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ గడ్డం మహేందర్ (రాజ 5257) బోయిన్‌పల్లి సెంటర్ పాయింట్ వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్నారు. డైమండ్ పాయింట్ నుంచి బోయిన్‌పల్లి వైపు వస్తున్న ఎం 08 +జె 2852 నంబరు గల కారును అధిక ట్రాఫిక్ కారణంగా నిలిపారు.దీంతో కారులోని డ్రైవర్ కానిస్టేబుల్‌తో వాగ్వాదానికి దిగడమే కాకుండా, ఆయన ముక్కుపై పిడిగుద్దు కొట్టాడు. ఈ ఘటనలో కానిస్టేబుల్‌కు రక్తస్రావ గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు బోయిన్‌పల్లి పోలీసులు క్రైమ్ నంబర్ 629/2026 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దాడికి పాల్పడిన వ్యక్తిని కొంపల్లికి చెందిన కె. శంకర్‌రావు (49)గా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. గురువారం న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు బోయిన్‌పల్లి పోలీసులు వెల్లడించారు.

54 గోవా మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

అసిస్టెంట్ కమిషనర్ డి శ్రీనివాస్



శేరిలింగంపల్లి, నవంబర్ 05 (ప్రజాజ్యోతి): హైదరాబాద్ ఎన్ఫోర్స్మెంట్ టీం రాజీవ్ గాంధీ ఎయిర్పోర్ట్ సమీపంలో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. గోవా నుంచి నా డ్యూటీ పెయిడ్ లిక్కర్ వస్తుందని సమాచారం మేరకు ఎన్ఫోర్స్మెంట్ టీం రోడ్డుపై వాహనాలు తనిఖీలు నిర్వహించగా.ఈ తనిఖీల్లో గోవాకు చెందినటువంటి 54 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు.45.5 లీటర్ల లిక్కర్ గా అంచనా వేశారు.మద్యం బాటిల్లను శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు గ్రేటర్ హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్ డి శ్రీనివాస్ తెలిపారు.

విద్యార్థులు చట్టాలు, హక్కులపై అవగాహన పెంచుకోవాలి: సీఐ శంకరయ్య



అబ్దుల్లాపూర్‌మెట్టు, నవంబర్ 05 (ప్రజాజ్యోతి): విద్యార్థులు విద్యతో పాటు చట్టాలు, పౌర హక్కులు, సామాజిక బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలని హయత్‌నగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శంకరయ్య సూచించారు. హయత్‌నగర్‌లోని మేపుల్ ఫోర్డ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో విద్యార్థులకు చట్టాలు, హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించేందుకు గురువారం న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హయత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శంకరయ్య, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రమేష్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శంకరయ్య మాట్లాడుతూ.. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు సామాజిక మాధ్యమాలను అప్రమత్తంగా వినియోగించాలని సూచించారు. ఆన్‌లైన్ వేధింపులు, సైబర్ మోసాలకు గురైనప్పుడు భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. అత్యవసర పోలీసు సహాయం కోసం 112కు, సైబర్ ఆర్థిక మోసాలపై ఫిర్యాదు చేసేందుకు 1930కు ఫోన్ చేయాలని వివరించారు. చెడు అలవాట్లు, వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని హితవు పలికారు.

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే ప్రమాదాలతో పాటు తల్లిదండ్రులు సైతం చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే రహదారి భద్రతపై అవగాహన పెంచుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు.

విద్యార్థుల సందేహాలకు సమాధానాలు

అనంతరం నిర్వహించిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని చట్టాలు, సైబర్ భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై పలు సందేహాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు వివిధ ఉదాహరణలతో సమాధానాలు అందించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రజల రక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ఏదైనా సమస్య ఎదురైనప్పుడు భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ చిరంజీవి, పాఠశాల డైరెక్టర్ సుబ్బారావు, అసిస్టెంట్ డైరెక్టర్లు స్వాతి, శ్వేత, ప్రిన్సిపాల్ స్మిత, అయేషా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నీరు వృథా చేయొద్దు..మన ఊరు మన బాధ్యత

లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి



తలకొండపల్లి,నవంబర్ 05 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండలంలోని లింగరావుపల్లి గ్రామంలో రాజీవ్ కాలనీలో ఇప్పటివరకు చెర్రాలు లేని నల్లాలకు,గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి సొంత నిధుల నుండి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం చెర్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.చెర్రాలు లేని నల్లాల ఇంటి యజమానులు గ్రామ పంచాయతీ సిబ్బందికి సహకరించి తప్పనిసరిగా చెర్రాలు వేయించుకోవాలని గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాసరెడ్డి సూచించారు.చెర్రాలు లేకపోవడం వల్ల నీరు నిరంతరం వృథాగా పోతుందని,దీని వల్ల గ్రామంలో తాగునీటి కొరత ఏర్పడటంతో పాటు,రోడ్లపై నీరు చేరి రోడ్లు పాడైపోతున్నాయన్నారు.మురుగు నీరు నిలిచి దోమలు పెరిగి,అనారోగ్య సమస్యలు వస్తున్నాయని పేర్కొన్నారు.ఈ సమస్యలన్నింటినీ అరికట్టడానికే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.ప్రతి ఇంటికి చెర్రా ఉంటే నీటిని అవసరమైనప్పుడు మాత్రమే వాడుకోవచ్చని,నీటి వృథా తగ్గుతుందని,గ్రామం పరిశుభ్రంగా,ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అందుకే గ్రామ ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని ఒక బాధ్యతగా భావించి సహకరించాలని కోరారు.గ్రామ పంచాయతీ ఏర్పాటు చేసిన చెర్రాలను ఎవరైనా తొలగించినా,ధ్వంసం చేసినా లేదా వాటి పనితీరుకు ఆటంకం కలిగించినా,తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు.గ్రామ అభివృద్ధికి,నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ గ్రామ పంచాయతీకి సహకరించి నీటి వృథాను అరికట్టాలని కోరారు.

ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026పై తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో అవగాహన, శిక్షణ కార్యక్రమం

నాడు పోస్టు చేయడమైనది: 05 తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) నవంబర్ 5, 2026న హైదరాబాద్‌లోని ననత్‌నగర్‌లో గల పర్యావరణ భవన్‌లో ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026పై అవగాహనతో పాటు ఆచరణాత్మక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. కొత్త నిబంధనల ప్రకారం సంబంధిత ప్రభుత్వ శాఖలు, జిల్లా కలెక్టర్లు, పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థలకు ఉన్న చట్టబద్ధమైన విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రత్యక్షంగా, ఆన్‌లైన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) నిర్వహించే ఘన వ్యర్థాల నిర్వహణ (ఎస్‌డబ్ల్యూఎం) కేంద్రీకృత ఆన్‌లైన్ పోర్టల్‌ను ఎలా ఉపయోగించాలో ఆచరణలో చూపించడం కూడా కార్యక్రమ లక్ష్యం.ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026కు రాష్ట్ర నోడల్ అధికారిగా, రాష్ట్ర మాస్టర్ ట్రైనర్‌గా వ్యవహరిస్తున్న టీజీపీసీబీ సీనియర్ పర్యావరణ ఇంజినీర్ శ్రీమతి ఎం. సుజనా శ్రీ శిక్షణ ఇచ్చారు. టీజీపీసీబీ సభ్య కార్యదర్శి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

పురపాలన, పట్టణాభివృద్ధి శాఖ (ఎంఏడయూడీ), పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ (పీఆర్‌డఆర్‌డీ), జిల్లా కలెక్టర్లు, పట్టణ స్థానిక సంస్థలు (యూఎల్‌బీలు), గ్రామీణ స్థానిక సంస్థలు (ఆర్‌ఎల్‌బీలు), గ్రామ పంచాయతీలు (జీపీలు), పెద్ద మొత్తంలో వ్యర్థాలు ఉత్పత్తి చేసేవారి (బీడబ్ల్యూజీలు) చట్టబద్ధమైన బాధ్యతలను ఆ శిక్షణ కార్యక్రమంలో వివరించారు.సీపీసీబీ కేంద్రీకృత ఆన్‌లైన్ ఎస్‌డబ్ల్యూఎం పోర్టల్ ఎలా పనిచేస్తుందో ముందుగా వివరించారు. ఆ తర్వాత పోర్టల్‌లోని సదుపాయాలను, వాటిని ఉపయోగించే విధానాన్ని ఆచరణలో చూపించారు. యూడీడీ, యూఎల్‌బీలు, ఆర్‌డీడీ, గ్రామ పంచాయతీలు, బీడబ్ల్యూజీలు పోర్టల్‌లో నమోదు చేసుకోవడం నుంచి దాన్ని ఉపయోగించడం ప్రారంభించే వరకు అన్ని దశలనూ వివరించారు. యూజర్ ఖాతా తెరవడం, దరఖాస్తుల సమర్పణ, పరిశీలన, వివరాల నమోదు, వ్యర్థాల నిర్వహణ కేంద్రాల నమోదు, జియో ట్యాగింగ్, తనిఖీలకు సంబంధించిన పనులు, వార్షిక రిటర్నులు, పెద్ద మొత్తంలో వ్యర్థాలు ఉత్పత్తి చేసేవారి విస్తృత బాధ్యత (ఈబీడబ్ల్యూజీఆర్) కింద జారీ చేసే ధ్రువపత్రాలు, అప్పీళ్లు, ఫిర్యాదుల పరిష్కారం, పోర్టల్‌లోని ఇతర సంబంధిత సదుపాయాలను శిక్షణలో చూపించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు పోర్టల్‌లో తమ పనులను స్వయంగా పూర్తి చేసుకునేలా వారికి వర్తించే లాగిన్ విధానాలను, ప్రతి దశలో నిర్వర్తించాల్సిన బాధ్యతలను, తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. నిబంధనల అమలులో సమన్వయం, పర్యవేక్షణ, నిబంధనలను ఏ మేరకు పాటిస్తున్నారో నివేదించడం, కేంద్రీకృత ఆన్‌లైన్ పోర్టల్‌లో సంబంధిత సమాచారాన్ని నిర్వహించడం వంటి అంశాల్లో ఆయా శాఖలు, అధికారుల పాత్రను కూడా శిక్షణలో వివరించారు.



విద్యార్థులకు ప్రజాస్వామ్య ఎన్నికలపై అవగాహన

విద్యార్థి దశనుండి ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండాలి

పగిడియాల జిల్లా పరిషత్ పాఠశాలలో మాక్ ఓటింగ్



యాలాల, నవంబర్ 5 ప్రజా జ్యోతి యాలాల మండలం పగిడియాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాక్ ఓటింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గురువారం పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో ప్రజాస్వామ్యం ఎన్నికలపై మాక్ ఓటింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో విద్యార్థులచే మండల పరిషత్ లో జరిగే ఎంపిటిసి ఎంపీపీ ఎన్నిక ఏ లా జరుగుతుందని విషయంపై ఎన్నికలు నిర్వహించారు విద్యార్థులచే పోటీలో పాల్గొనే అభ్యర్థులు ప్రచారం ఓటు వినియోగం తోపాటు ఎంపీపీ ఎన్నిక విధానంపై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కలిగిన ప్రజలు ఓటు ఎలా వినియోగిస్తారు అనే అంశంపై వివరించారు. విద్యార్థి దశ నుండే ఓటు వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని సోషల్ ఉపాధ్యాయుడు రవి

మోత్కూర్ హైస్కూల్ హెచ్ఎం మల్లేశ్వర్ పదవీ విరమణ...



దోమ నవంబర్ 05 (ప్రజాజ్యోతి) : మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూర్ ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వర్ రిటైర్మెంట్ కార్యక్రమం గురువారం నాడు మోత్కూర్ హైస్కూల్ లో జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్న విజిఉ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్,మోత్కూర్ గ్రామ సర్పంచ్ ఆనంద్ కుమార్ మరియు గ్రామ పెద్దలు మాట్లాడుతూ..మల్లేశ్వర్ ప్రధానోపాధ్యాయులు గా మోత్కూర్ ఉన్నత పాఠశాల విధ్యార్థులను చదువులో,క్రీడల్లో,సాంస్కృతిక కార్యక్రమాల్లో అన్ని రంగాల్లో విధ్యార్థులు ప్రతిభ పాఠవాలను వెలికితీయడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.రిటైర్డ్ మెంట్ తర్వాత తన జీవితం సుఖశాంతులతో వర్ధల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బాల్రాజ్,స్థానిక సర్పంచ్ కొత్తపేట ఆనంద్ కుమార్ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామకృష్ణ ధనేశ్వర్, ఎంపీడీవో గ్యామా, మాజీ డిప్యూటీ సర్పంచ్ శ్రీకాంత్ రావు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండు,ఎంఈఓ వెంకట్ బొమరోస్పేట్ ఎంఈఓ హరిలాల్,పరిగి ఎమ్ఈఓ అంజయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

ఇందిరమ్మ ఇళ్లతో భోజ్యానాయక్ తండాలో కొత్త ఆశలు...

నిరుపేద కుటుంబాల్లో దీపావళి వెలుగులు

ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి







బషీరాబాద్ నవంబర్ 05 ప్రజా జ్యోతి నిరుపేదల సొంతింటి కలను సాకారం చేస్తూ బషీరాబాద్ మండలం, భోజ్యానాయక్ తండాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే శ్రీ బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని, నూతన గృహాల్లోకి అడుగుపెడుతున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తూ, వారి సొంతింటి కలను నిజం చేస్తోందని, కొత్త ఇళ్లలో అడుగుపెడుతున్న ప్రతి కుటుంబంలో ఆనందాన్ని నింపుతూ వారి జీవితాల్లో దీపావళి వెలుగులు తీసుకొచ్చిందని అన్నారు. ఇల్లు ఒక కల, ఆ కల నిజమైతే ప్రతి రోజూ పండుగ రోజే అని ఎమ్మెల్యే అన్నారు అనంతరం స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శాంతి గోపాల్, ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్,మర్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శంకరప్ప, పార్టీ అధ్యక్షులు రాజావర్ధన్, ఎంపీడీవో సంపత్ కుమార్ హౌసింగ్ ఏఈ వెంకట్రాంరెడ్డి మాధవరెడ్డి అజయ్ ప్రసాద్ శ్రీనివాస్ రెడ్డి చందర్ నాయక్ నర్సింలు గౌడ్ రాము నాయక్ నరేందర్ రాజు విష్ణువర్ధన్ రెడ్డి భీమప్ప తో పాటు పలు గ్రామాల సర్పంచ్ లు, డైరెక్టర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత

సర్పంచ్ మారేడిపల్లి నరేందర్ రెడ్డి

7వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం

గ్రామపంచాయతీ ప్రత్యేక నిధులతో సిసి రోడ్డు పనులు



యాచారం, నవంబర్ 05 (ప్రజాజ్యోతి): తక్కల్లపల్లిలో గ్రామపంచాయతీ ప్రత్యేక నిధులతో 7వ వార్డులో సీసీ రోడ్డు పనుల్ని సర్పంచ్ మారేడుపల్లి నరేందర్ రెడ్డి, 7వ వార్డు సభ్యులు కంబాలపల్లి వెంకటేష్ ప్రారంభించారు. గత కొంతకాలంగా వార్డులో వచ్చి పోయే రాకలకు దారి దెబ్బ తినడంతో రాకపోకులకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని దీంతో ప్రజల వాహనదారుల ఇబ్బందుల దృష్ట్యా పనులను చేపట్టినట్లు చెప్పారు. గ్రామ సమగ్ర అభివృద్ధితో పాటు ప్రతి వార్డులో మౌలిక వసతుల కల్పనకు తమ పాలకవర్గం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంబాలపల్లి సువర్ణ, వార్డు సభ్యులు పలువురు పాల్గొన్నారు.

పడకల్ గ్రామంలో రగులుతున్న టవర్ ఆగ్రహం..ఎయిర్టెల్ రద్దుపై ఆందోళన

పడకల్ గ్రామంలో ఎయిర్టెల్ టవర్ రద్దుపై ఆర్డీవో,ఎమ్మార్వోలకు వినతులు

మా పిల్లల ఆరోగ్య ముఖ్యం..టవర్ వద్దంటున్న పడకల్ మహిళలు





తలకొండపల్లి,నవంబర్ 05 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామ శివాలయం కాలనీలో ఎయిర్టెల్ టవర్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గ్రామ నాయకులు,మహిళలు గురువారం కందుకూరు ఆర్డీవోకు,తలకొండపల్లి ఎమ్మార్వోలకు వినతిపత్రం అందజేయడం జరిగింది.పడకల్ గ్రామంలోని శివాలయం కాలనీ పూర్తిగా నివాస ప్రాంతమని,ఇక్కడ సెల్ టవర్ ఏర్పాటు చేస్తే వెలువడే రేడియేషన్ వల్ల చిన్న పిల్లలు,గర్భిణీలు,వృద్ధుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.నిబంధనల ప్రకారం నివాస ప్రాంతానికి కనీసం 100 మీటర్ల దూరంలో టవర్ ఏర్పాటు చేయాలని కోరారు.కాలనీలో ఇప్పటికే చిన్న పిల్లలు,వృద్ధులు ఎక్కువగా నివసిస్తున్నారని,రోజంతా టవర్ రేడియేషన్ కు గురైతే తలనొప్పి,నిద్రలేమి,అనారోగ్య సమస్యలు వస్తాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.టవర్ వల్ల వచ్చే లాభం కంటే ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని,అందుకే తామంతా ఒక్కటై వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.కందుకూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట గ్రామస్తులు నిరసన తెలిపారు.ఎలాంటి అనుమతులు లేకుండా,గ్రామ పంచాయతీ తీర్మానం లేకుండా టవర్ పనులు చేపడుతున్నారని,అధికారులు ఉన్నత స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.గతంలో ఇతర ప్రాంతాల్లో టవర్ల వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలకు గురైన ఉదంతాలను వారు గుర్తు చేశారు.ఈ విషయంపై స్పందించిన అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు.టవర్ నిర్మాణాన్ని పూర్తిగా నిలిపివేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని,అవసరమైతే మరింత పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో శివాలయం కాలనీ వాసులు,మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

అవ్వ తాతలకు ఆత్మీయ సన్మానం

ఏ ఇంటి బిడ్డవమ్మా మా కడప తొక్కావు

కంచర్ల విజయలక్ష్మి కి ఘన స్వాగతం పలికిన పల్లె ప్రజలు





పెద్దేముల్,తాండూరు నవంబర్ 5 ప్రజా జ్యోతి :- ఎన్నడు లేని విధంగా పల్లె ప్రజలతో మమేకమై అవ్వ తాతల ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కంచర్ల విజయలక్ష్మి కి పల్లె ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. గురువారం రోజు పెద్దేముల్ మండలం మంబాపూర్ గ్రామంలో కంచర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రానున్న దీపావళి పండుగను పురస్కరించుకొని గ్రామీణ ప్రాంతంలోని అవ్వ తాతలను పలకరించి వారి దాంపత్య జీవితంలో మరిచిపోని విధంగా షష్ఠి పుర్తి కార్యక్రమాలు నిర్వహించి పెద్దల ఆశీర్వచనాలు తీసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మీ జీవితాలలో రానున్న దీపావళి నుండి మీ చిరునవ్వుల వెలుగులు నిత్యం విరజిమ్మాలని ఆకాంక్షించారు. పల్లె ప్రజలకు కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. గ్రామంలో విజయక్క దీపావళి సంబరాల కార్యక్రమంలో భాగంగా అవ్వాతాతల దంపతులీద్దరిని సన్మానించి షష్ఠి పుర్తి కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. వృద్ధ దంపతులిద్దరిని ఆత్మీయంగా సత్కరించి, కొత్త బట్టలు పెట్టి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. దీంతో ఆ గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. పలువురు వృద్ధులు పలకరిస్తూ ఏఇంటి బిడ్డవమ్మా మా ఇంటికి కడప తొక్కావు మాలో వెలుగులు నింపావు అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ అక్కున చేర్చుకుంటున్నారు కంచర్ల విజయలక్ష్మిని. ఇదంతా కూడా పల్లె ప్రజల్లో మరపురాని ఘటంగానే భావిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు స్థానిక నాయకులు పల్లె ప్రజలు తదితరులు ఉన్నారు.

టపాకాయల దుకాణాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ ముద్దం

ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఫ్రెండ్స్ ఫైర్ వర్క్స్ ప్రారంభం



బోయిన్ పల్లి, నవంబర్ 5. (ప్రజా జ్యోతి): దీపావళి పండుగను పురస్కరించుకుని ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ ఫైర్ వర్క్స్ టపాకాయల దుకాణాన్ని మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ ప్రారంభించారు. ఓల్డ్ బోయిన్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ఈ దుకాణాన్ని గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు నాణ్యమైన టపాకాయలను కొనుగోలు చేసి దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

అనంతయ్య కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం

మానవతా దృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్



బోయిన్ పల్లి, నవంబర్ 5.(ప్రజా జ్యోతి): అంబేద్కర్‌నగర్ బస్తీకి చెందిన స్వర్గీయ అనంతయ్య కుటుంబానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఆర్థిక సహాయం అందించారు. అనంతయ్య అకాల మరణం విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు.ఆయన సూచనల మేరకు సాయినాథ్ యాదవ్ ద్వారా యారోల గణేష్ చేతుల మీదుగా అనంతయ్య కుటుంబ సభ్యులకు రూ.10 వేల తక్షణ ఆర్థిక సాయాన్ని అందజేశారు. కష్టకాలంలో తమ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

కొత్తూరు మండల వార్డు సభ్యుల ఫోరం కార్య నిర్వాహక అధ్యక్షురాలు మీసాల స్వప్న సదానందం



కొత్తూరు నవంబర్ 05 (ప్రజా జ్యోతి) వార్డు సభ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కొత్తూరు మండల వార్డు సభ్యుల ఫోరం కార్య నిర్వాహక అధ్యక్షురాలు మీసాల స్వప్న సదానందం అన్నారు.కొత్తూరు మండలంలోని ఓ మినీ ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన వార్డు సభ్యుల మండల కమిటీ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ గ్యార సురేష్,రంగారెడ్డి జిల్లా కో ఇంచార్జ్ మల్లేష్,షాద్ నగర్ తాలూకా అధ్యక్షుడు మామిడిపల్లి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో కొత్తూరు మండల వార్డు సభ్యుల ఫోరం కార్య నిర్వాహక అధ్యక్షురాలు మీసాల స్వప్న సదానందం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఉప్పల వెంకటేష్ ను కలిసిన రాంపూర్ శాలివాహన నాయకులు



తలకొండపల్లి,నవంబర్ 05 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ను హైదరాబాదులోని వారి నివాసంలో రాంపూర్ గ్రామ శాలివాహన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.రాంపూర్ గ్రామంలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాలకు,సంఘ భవన నిర్మాణ పనులకు అవసరమైన సిమెంటు,సీకులు అందజేయాలని ఈ సందర్భంగా వెంకటేష్ ని నాయకులు కోరడం జరిగింది.సంఘం అభివృద్ధికి,గ్రామంలోని యువతకు,పేద కుటుంబాలకు అండగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఇట్టి విషయంపై వెంకటేష్ సానుకూలంగా స్పందించి,గతంలో మాదిరిగానే ఇప్పుడు కూడా సంఘానికి అండగా ఉంటానని,తప్పకుండా సహాయం అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఎప్పుడూ గ్రామాల అభివృద్ధికి,కుల సంఘాలకు సహకరిస్తూ ముందుండే వెంకటేష్ మాటలతో నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం సంఘం అధ్యక్షులకు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కలయికతో రాంపూర్ గ్రామంలో శాలివాహన సంఘం మరింత బలోపేతం అవుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్,ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి కటికెల భీమమ్మ యాదయ్య,మాజీ సర్పంచ్ మణెమ్మ యాదయ్య,మాజీ ఉప సర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు మీసాల ఆంజనేయులు,శాలివాహన సంఘం అధ్యక్షులు దుర్గాపురం వెంకటేష్,ఉపాధ్యక్షులు దుర్గాపురం రాజు,నాయకులు మాజీ డైరెక్టర్ డి.శ్రీను,డి.పెద్ద మల్లయ్య,డి.కృష్ణయ్య,డి.పెద్ద జంగయ్య,మాజీ డైరెక్టర్ డి.జంగిలి,డి.మల్లేష్, డి.తిరుపతి,డి.అభిలాష్,డి.నవీన్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

తలకొండపల్లి 2వ వార్డులో డ్రైనేజీ తీశారు.. వేయడం మరిచారు!





తలకొండపల్లి, నవంబర్ 05 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని రెండో వార్డులో గత మూడు నెలల క్రితం అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించారు. పేరుకు మాత్రమే ప్రారంభమయ్యాయని కాలనీవాసులు వాపోతున్నారు.సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్,వార్డు సభ్యులు ఫోటోలకు మాత్రమే పరిమితమయ్యారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.అండర్ డ్రైనేజీ చేస్తామని చెప్పి తవ్వి వదిలేయడంతో మురికి నీరు ఇళ్ల మధ్యలో చేరి తీవ్ర దుర్వాసన వస్తోందని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సర్పంచ్ ను,వార్డు సభ్యులను అడిగినా స్పందన లేదని కాలనీవాసులు వాపోతున్నారు.ఈ మురికి నీటిలో పందులు ఇళ్ల మధ్యలో తిరుగుతుండటంతో దుర్వాసన మరింత పెరిగిందని కాలనీవాసులు తెలుపుతున్నారు. తలకొండపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పిన సర్పంచ్ ఇంత దుర్భరంగా తయారైన డ్రైనేజీ వ్యవస్థను విస్మరించడం పట్ల ప్రజలు విమర్శిస్తున్నారు.నిలిచిన మురికి నీటి వల్ల దోమలు విపరీతంగా పెరిగి,చిన్న పిల్లలు,వృద్ధులు జ్వరాలు,దగ్గు,చర్మ వ్యాధుల బారిన పడుతున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.సాయంత్రం అయితే ఇంటి బయట కూర్చోలేని పరిస్థితి ఉంటుందని తెలిపారు.రెండో వార్డు వైపు సర్పంచ్ కనీసం వచ్చి చూడటం లేదని, వెంటనే డ్రైనేజీ పనులు పూర్తి చేసి తమ సమస్యను పరిష్కరించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.ఈ విషయంపై సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ స్పందిస్తూ,పనులు కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమయ్యాయని,త్వరలోనే డ్రైనేజీ పనులను పూర్తి చేసి వార్డు ప్రజల సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

మాటిస్తే మరిచిపోడు.. చేసి చూపిస్తడు!

ప్రజల నీటి కష్టాలకు సొంత పైసలతో పరిష్కారం

పామేనా వార్డులో బోరు వేయిస్తున్న 8వ వార్డు కౌన్సిలర్ గోపాల్ రెడ్డి





చేవెళ్ల నవంబర్ 05 (ప్రజా జ్యోతి): ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీని గాలికి వదిలేయలేదు.. ప్రజల నీటి కష్టాలను పట్టించుకోకుండా ఉండలేదు. మాట ఇచ్చినట్టుగానే చేతల్లో చూపిస్తున్నడు 8వ వార్డు కౌన్సిలర్ దావల్ గారి గోపాల్ రెడ్డి. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పామేనా గ్రామంలో కాలనీవాసుల తాగునీటి సమస్యను తీర్చేందుకు తన సొంత నిధులతో బోరు వేయిస్తున్నడు.

ప్రజల కష్టమే.. తన బాధ్యతగా!

ఎన్నికల సమయంలో కాలనీవాసులకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ముందుకొచ్చిండు. నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడొద్దనే ఉద్దేశంతో సొంత ఖర్చుతో బోరు పనులు చేపట్టిండు. పదవి ఉన్నా లేకున్నా ప్రజల అవసరాలకు అండగా ఉండాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నడు. ప్రజల అవసరాన్ని గుర్తించి సొంత నిధులతో బోరు వేయిస్తున్న కౌన్సిలర్ గోపాల్ రెడ్డి చొరవపై పామేనా వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుంది

చెన్గెస్ పూర్ ఆంజనేయస్వామి దేవాలయం చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు

ప్రమాణ స్వీకారం చేయించిన దేవదాయశాఖ అధికారులు

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

శ్రీరాములవారి ప్రాజెక్టును టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతాం

తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





తాండూరు నవంబర్ 5 ప్రజా జ్యోతి :- తాండూరు నియోజకవర్గం లోని దేవాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు. గురువారం రోజు తాండూరు మండలం చెన్గేష్ పూర్ గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయం నూతన చైర్మన్ గా రాఘవపురం శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులుగా కే కాశప్ప, కురువ మమత, బి వెంకటయ్య, ప్రధానార్చకులు పట్వారి నాగరాజులచే ప్రమాణస్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనల ప్రకారం దేవాదాయ శాఖ అధికారి నరేందర్ శ్రీ హనుమాన్ దేవాలయం నూతన చైర్మన్గా బాధ్యతలు చేపట్టనున్న చైర్మన్ తో పాటు సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాండూర్ నియోజకవర్గంలోని అన్ని దేవాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించడంతో పాటు తనవంతు సహాయం ఎల్లవేళలా ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనిక సంక్షేమ పథకాలు అందిస్తూనే నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాదినిధులు తీసుకురావడం జరిగింది అన్నారు. అదేవిధంగా జినుగుర్తి గ్రామ సభలోని శ్రీ రాములవారి ప్రాజెక్టు ను నాలుగు కోట్ల నిధులతో టూరిజం హబ్బుగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో పాల్గొని లబ్ధిదారులు కౌసల్య సురేష్ గౌడ్, మాల నర్సమ్మ రావులప్ప, కుర్వ గోవింద్ ల కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, పిఎసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కరన్ కోట్ సర్పంచ్ మైల్వార్ రాజకుమార్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, సర్పంచులు సుదర్శన్ రెడ్డి, పటేల్ విజయ్ కుమార్, రాం రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్, స్థానిక ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఉదయ భాస్కర్ రెడ్డి, స్థానిక నాయకులు రాజు గౌడ్, శ్రీశైలం గౌడ్,వెంకటేష్,కిరణ్ గౌడ్,సురేష్ గౌడ్, ఎంపీడీవో విశ్వప్రసాద్, పంచాయతీ కార్యదర్శి వీరప్ప,తదితరులు ఉన్నారు.

ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలి

సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్



యాచారం, నవంబర్ 05 (ప్రజాజ్యోతి): ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు నిర్మించుకొని, వర్షపు నీటిని భూమిలోకి ఇంకించి, భూగర్భ జలాలను కాపాడుకోవాలని సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ చెప్పారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత కార్యక్రమంలో భాగంగా తాడిపర్తిలో సర్పంచ్ ఎంపీఓ శ్రీలత ఆధ్వర్యంలో ఇంకుడు గుంతలకు ముగ్గు వేసి ప్రారంభించారు. వేసవిలో ఏర్పడే నీటి కొరతను అధిగమించేలా ఇంకుడు గుంతలు దోహదకారిగా ఉంటాయని చెప్పారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఇంట ఇంకుడు గుంతలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



తలకొండపల్లి,నవంబర్ 05 (ప్రజాజ్యోతి): తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామ వాస్తవ్యులు,నవ తెలంగాణ విలేకరి శేఖర్ యొక్క చిన్నారుల పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం తలకొండపల్లి ఎక్స్ రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో గురువారం నిర్వహించారు.ఈ వేడుకకు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.చిన్నారులు ఆయురారోగ్యాలతో,ఉన్నత చదువులతో భవిష్యత్తులో మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం శేఖర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యులు ముజీబుర్ రెహమాన్,అంతారం సర్పంచ్ జంగమ్మ బాలస్వామి,మోహన్ గుప్తా,విలేకరులు సిహెచ్ విష్ణువర్ధన్ యాదవ్,వెంకట్ రెడ్డి,తూర్పు శ్రీను,విజయ్ తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి కోకో పోటీలు

70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ

సత్తా చాటునున్న అండర్ 14,17 బాలుర బాలికలు





యాలాల్ నవంబర్ 5 ప్రజా జ్యోతి ఘనంగా 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి కో-కో ఛాంపియన్షిప్ పోటీలు--2026, పేరి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో యాలాల మండల కేంద్రం పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ శివయ్య క్రీడా పోటీలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... క్రీడలు మానసిక ఒత్తిడిని మరియు ఆందోళనను దూరం చేసి, మనస్సుకు ఎంతో ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. క్రీడలలో పాల్గొనడం వల్ల శరీరంలో 'ఎండార్ఫిన్లు' (బాడీ మూడ్ బూస్టర్స్) వంటి హార్మోన్లు విడుదలై, ఒత్తిడి మరియు డిప్రెషన్ను తగ్గిస్తాయన్నారు. క్రమం తప్పకుండా ఆటలు ఆడటం ద్వారా నైపుణ్యాలు పెరిగి, అది మీపై మీకు నమ్మకాన్ని (ఆత్మవిశ్వాసాన్ని) పెంచుతుందన్నారు. ఆటలు గెలవాలనే పట్టుదల మెదడు యొక్క ఏకాగ్రతను, నిర్ణయాత్మక శక్తిని మరియు జీవితంలో క్రమశిక్షణను పెంచుతుందన్నారు. క్రీడలను కేవలం గెలుపోటముల కోసమే కాకుండా, ఆనందం కోసం మరియు ఆరోగ్యకరమైన అలవాటుగా మార్చుకున్నప్పుడు అవి మానసిక ప్రశాంతతకు అద్భుతమైన ఔషధంగా పనిచేస్తాయన్నారు. జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధిరామేశ్వర్ , యాలాల మండల ఝూజూ వైస్ చైర్మన్ బుర్ణపూరి నర్సిములు, ఉపసర్పంచ్ శ్రీమతి మల్కిరెడ్డి శోభారాజు రెడ్డి ,ఝూజూ డైరెక్టర్ హైమద్, ఝూవీజ డైరెక్టర్ యు. నర్సిములు , 12వ వార్డు సభ్యులు ఉమేష్, పీఈటీ కృష్ణయ్య , పీటీ రాజశేఖర్ , స్కూల్ విద్యాశాఖ చైర్మన్ మానస, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

గోల్కొండ జిల్లా బీజేపీ లేబర్ సెల్ కో-కన్వీనర్గా గడ్డి సాయి నియామకం



హైదరాబాద్: కార్వాన్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకుడు గడ్డి సాయి కుమార్ గోల్కొండ జిల్లా బీజేపీ లేబర్ సెల్ కో-కన్వీనర్గా నియమితులయ్యారు.ఈ సందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర బీజేపీ లేబర్ సెల్ అధ్యక్షుడు ఆండే శ్రీనివాస్, గోల్కొండ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు దీపక్ కుమార్ చేతుల మీదుగా గడ్డి సాయి కుమార్ నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు గడ్డి సాయి కుమార్కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి మరియు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి గడ్డి సాయి కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన గ్రామ సర్పంచ్.. ప్రభుత్వ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ!





మోమిన్పేట్ నవంబర్ 5 (ప్రజా జ్యోతి) విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన భోజనం అందించాలని గ్రామ ప్రజాప్రతినిధులు ఆకస్మికంగా పాఠశాలను తనిఖీ చేశారు. వికారాబాద్ జిల్లా మోమిన్పేట్ మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామ ప్రాథమిక పాఠశాలను గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్, వార్డు సభ్యులు మధ్యాహ్నం సందర్శించి పాఠశాలలోని వసతులు, విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా మాట్లాడి వారి చదువుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని సర్పంచ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వార్డు సభ్యులు పాండు, శీను, ప్రభాకర్, ఆనందం, షమీంబి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉప్పల్లో షటిల్ బ్యాడ్మింటన్ కోర్టు ని లాంఛనంగా ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ఉప్పల్ డిసి ఆనంద్ కుమార్







ఉప్పల్, నవంబర్ 05, (ప్రజాజ్యోతి): చిల్కానగర్ డివిజన్లోని ఉప్పల్ షటిల్ బ్యాట్మెంటన్ కోర్టు ని లాంఛనంగా ప్రారంభించిన ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ఉప్పల్ డిసి ఆనంద్ కుమార్ అనంతరం వారు మాట్లాడుతూ ఉప్పల్ ఇండోర్ బ్యాట్మెంటన్ షటిల్ కోర్టు గత ఎనిమిది సంవత్సరాల కింద నిర్మించడం జరిగిందని ఇప్పుడు దానికి సుమారు 45 లక్షల రూపాయలు వెచ్చించి రెన్యువేషన్ పనులు చేయడం జరిగిందని వాటిలో స్టేడియం వుడెన్ ఫ్లోర్ రిపేర్లు ,లోపల బయట పెయింటింగ్ ,ఫ్లోర్ మ్యాట్స్,విండోస్, ఎగ్జాస్ట్ ఫ్యాన్స్, చైర్స్ ,లాకర్స్, అన్నీ కూడా కొత్తవి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

క్రీడాకారులకు గురువారం నుంచి స్టేడియం ని ఓపెన్ చేసి ఆడుకోవడానికి వెసులుబాటు కల్పిస్తామని అన్నారు.

అదేవిధంగా శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో అన్ని ఆట స్థలాలు, మైదానాలు పార్కులు ఓపెన్ జిమ్ములు లాంటి పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ప్రజల ఆరోగ్య దృష్ట్యా ఇవన్నీ కూడా వారికి అందుబాటులోకి తేవాలని అనునిత్యం ప్రజలకు అత్యంత అవసరమైన పనులన్నిటిని కూడా చేపియడం జరుగుతుందని దీనికి, పైన వివరించిన పనులన్నిటికీ నిధులకు సహకరిస్తున్నటువంటి వీవీజ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి గారికి మరి అదే విధంగా జోనల్ కమిషనర్ రాధిక గుప్తా గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ ఎం ఎం సి అధికారులు, షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు మరియు ప్లేయర్స్,దీ=నా పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎల్ నినో ప్రభావం.. పంట నష్టం వివరాల సేకరణ

క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని పరిశీలించిన అధికారులు

పంట నష్టాన్ని ఉన్నతాధికారులకు నివేదిస్తాం

ఈనెల 8 వరకు అధికారులకు సమాచారం అందించాలి

నష్టాన్ని యాప్ ద్వారా నమోదు చేయనున్న అధికారులు

మండల వ్యవసాయ అధికారి రవినాద్





యాచారం, నవంబర్ 05 (ప్రజాజ్యోతి):ఎల్ నినో ప్రభావం వల్ల నష్టపోయిన పంటల వివరాలను వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాన్ని నమోదు చేశారు. మండలంలో ఏర్పడిన వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటల పరిస్థితిని సమీక్షించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో క్షేత్ర స్థాయి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రవినాథ్ మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులను తట్టుకునేందుకు లభ్యతగా ఉన్న నీటిని బిందు, తుంపర సేద్య పద్ధతుల ద్వారా సక్రమంగా వినియోగించుకోవాలని చెప్పారు. నీటి ఎద్దడి సమయంలో పంట తట్టుకునే శక్తిని పెంపొందించేందుకు పొటాష్ ఎరువులు సూక్ష్మ పోషకాల స్ప్రేలను తగిన మోతాదులో వాడాలని తెలిపారు. పంటల వివరాలను నమోదు చేసి, నష్టపోయిన రైతులకు ప్రభుత్వ పరంగా తగిన న్యాయం జరిగేలా ఉన్నతాధికారులకు నివేదిక పంపనున్నట్లు చెప్పారు. పంట నష్టం 33 శాతం కంటే ఎక్కువగా ఉంటే ఏఈఓ లకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. పంట నష్టాన్ని యాప్ ద్వారా నమోదు చేస్తారని చెప్పారు. ఈనెల 8 వరకు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం, పంట నష్టపోయిన ఫోటోతో ఏఈఓలకు అందజేయాలని సూచించారు.

దీపావళి సందర్భంగా బాణసంచా విక్రయదారులు మున్సిపల్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.

కుత్బుల్లాపూర్ నవంబర్ 5(ప్రజా జ్యోతి) దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా (టపాసుల) దుకాణాల నిర్వాహకులు మున్సిపల్ అధికారులు, అగ్నిమాపక శాఖ మరియు సంబంధిత అధికారుల నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ విక్రయాలు చేపట్టాలని కోరుతు నిజాంపేట్ సర్కిల్ మేనేజర్ రమేష్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని దుకాణదారులు తప్పనిసరిగా లైసెన్సులు పొందాలి. నిర్ణీత ప్రాంతాల్లోనే దుకాణాలు ఏర్పాటు చేయాలి వారు గుర్తు చేశారు. అగ్నిప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దుకాణాల వద్ద అగ్నిమాపక పరికరాలు, ఇసుక, నీటి సదుపాయాలు అందుబాటులో ఉంచాలి. వారు కోరారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా రహదారులు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించకుండా విక్రయాలు జరపాలి. నిషేధిత బాణసంచా విక్రయించకుండా, నిర్ణీత సమయాల్లోనే వ్యాపారం నిర్వహించాలని వారు సూచన చేశారు. అదేవిధంగా మున్సిపల్ అధికారులు, పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి దీపావళి పండుగను ప్రమాదరహితంగా జరుపుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పొన్నకంటి దస్తగిరి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



పట్టభద్రులూ.. ఓటరుగా నమోదు చేసుకోండి!

రేపటితో ముగియనున్న గడువు..

అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలి

ఓటరు జాబితా సవరణపై ప్రత్యేక దృష్టి

అధికారులకు రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి ఆదేశాలు

చేవెళ్ల నవంబర్ 05 (ప్రజా జ్యోతి):పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదును వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అర్హులైన పట్టభద్రులెవరూ ఓటు హక్కు నమోదు చేసుకోకుండా మిగిలిపోకూడదని స్పష్టం చేశారు. గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను సమీక్షించారు.

ఎస్ఐఆర్‌పై ప్రత్యేక దృష్టి

చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర పరిశీలన (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి ధ్రువీకరించాలన్నారు. అర్హతలేని ఓటర్ల తొలగింపునకు సంబంధించిన కారణాలతో కూడిన ఉత్తర్వులు సిద్ధం చేయాలని తెలిపారు. కొత్తగా వచ్చిన ఫారం-6, 7, 8 దరఖాస్తులను పరిశీలించి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు కేటాయించాలని ఆదేశించారు.

ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలి

పట్టభద్రుల ఓటరు నమోదుపై గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని సుదర్శన్‌రెడ్డి సూచించారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల సిబ్బంది సమన్వయంతో పనిచేసి అర్హులైన పట్టభద్రులను గుర్తించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని చెప్పారు.

నేడే చివరి అవకాశం

రంగారెడ్డి--హైదరాబాద్--మహబూబ్‌నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 6తో గడువు ముగియనుంది. దీంతో డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

యువతలో చైతన్యం తేవాలి పాఠశాలలు, కళాశాలల్లో ఎన్నికల అక్షరాస్యత సంఘాల ద్వారా ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని సీఈఓ ఆదేశించారు. మాక్ పార్లమెంట్, మాక్ ఎన్నికలు, క్విజ్, చర్చా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల ద్వారా కూడా ఎన్నికలపై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా, డివిజన్, మండల స్థాయి ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. చేవెళ్ల డివిజన్ ఆర్డీఓ, ఎన్నికల నమోదు అధికారి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవం!

వేడుకలకు హాజరైన డీసీసీ చీఫ్ పారిజాత, భీమ్ భరత్, మధుసూదన్ రెడ్డి





చేవెళ్ల నవంబర్ 05(ప్రజా జ్యోతి): చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలోని దామర్లపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ మహోత్సవం, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం భక్తిపారవశ్యంతో ఘనంగా నిర్వహించారు. షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక వేడుకలకు పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి భీమ్ భరత్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు చింపుల సత్యనారాయణ రెడ్డి, సర్దార్‌నగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, స్వరూప మహేందర్ గౌడ్, సబితా గోవర్ధన్ రెడ్డి, పోతుగల్ సర్పంచ్ పామెన నర్సింహులు, నరెడ్లకూడ సర్పంచ్ రవికుమార్, లింగారెడ్డిగూడ మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, శ్రీరాం రెడ్డి, యాదయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, నరేందర్, శ్రీకాంత్ రెడ్డి, భార్గవ్ రామ్, బాలకృష్ణ రెడ్డి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

బోజ్యా నాయక్ తండాలో 25 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి - సర్పంచ్ ను మెచ్చుకున్న ఎమ్మెల్యే





బషీరాబాద్, నవంబర్ 5, ప్రజా జ్యోతి: వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం భోజ్యా నాయక్ తండాలో మంజూరైన 25 ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయడం జరిగింది. గురువారం రోజు ఇందిరమ్మ నూతన గృహప్రవేశంలో పాల్గొన్న సందర్భంగా సర్పంచ్ శాంతి గోపాల్ ను ఎమ్మెల్యే మెచ్చుకున్నారు. విద్యావంతురాలు కావడంతో ఎప్పుడొచ్చినా అభివృద్ధి విషయంపైనే మాట్లాడుతారని, 11 కేవీ కరెంటు విషయంలో పట్టుదలతో పని చేయించుకున్నారని అన్నారు. ముందుగా 10 ఇండ్లు ఇస్తామంటే, 25 ఇండ్లు ఇవ్వాలని ఎమ్మెల్యే దగ్గర పట్టుబట్టి తీసుకొచ్చి మొత్తం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. 25 ఇండ్లు పూర్తి చేయడంతో ఇంకా 25 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. ఇక్కడ ఇందిరమ్మ కాలనీగా పేరు మార్చడం జరుగుతుందని సర్పంచ్ తెలిపారు.

కొత్తపల్లి గ్రామసభలో ఉద్రిక్తత..వార్డు సభ్యుడిపై సర్పంచ్ భర్త దాడి

పెండింగ్ బిల్లులపై చర్చ సందర్భంగా ఘటన..వీడియో రికార్డింగ్ చేస్తున్నావంటూ దాడి





చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) నవంబర్ 05 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ జంబుల రజిత నర్సింలు ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో ఉద్రిక్తత చోటుచేసుకుంది.గ్రామసభలో గతంలో మాజీ సర్పంచ్ హయాంలో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు సంబంధించిన కాంట్రాక్టర్ మనోహర్ రెడ్డి పెండింగ్ బిల్లుల విషయంపై చర్చ జరిగింది.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ జంబుల రజిత నర్సింలుతో సంబంధిత కాంట్రాక్టర్ చర్చిస్తున్న సమయంలో గ్రామ వార్డు సభ్యుడు కటికె యాదిలాల్ ఆ చర్చను వీడియో రికార్డింగ్ చేస్తున్నాడు అంటూ సర్పంచ్ భర్త జంబుల నర్సింలు అతనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ.అనంతరం వార్డు సభ్యుడు కటికె యాదిలాల్‌పై బూతు మాటలతో దుర్భాషలాడుతూ దాడి చేశాడు.గ్రామసభలో ప్రజా సమస్యలు,అభివృద్ధి పనులు,పెండింగ్ బిల్లులపై చర్చించాల్సిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.ప్రజల సమక్షంలో నిర్వహించే గ్రామసభల్లో ప్రజాప్రతినిధులు సంయమనం పాటిస్తూ,ప్రజాస్వామ్య పద్ధతిలో చర్చలు జరపాలని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

ఆత్మరక్షణ ప్రతి పౌరుడి చట్టబద్ధమైన హక్కు!

తన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు, ఆస్తులను కాపాడుకునే అధికారం ప్రతి ఒక్కరికీ ఉంది

భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 35పై ప్రతి పౌరుడికీ అవగాహన అవసరం -- ఆత్మరక్షణ పేరుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దు

నాగారం, నవంబర్ 5 (ప్రజాజ్యోతి): సమాజంలో ప్రతి వ్యక్తికీ స్వేచ్ఛగా, నిర్భయంగా జీవించే హక్కు ఉంది. అనుకోని పరిస్థితుల్లో దాడులు, దొంగతనాలు, దోపిడీలు, ఆస్తులపై అక్రమ దాడులు ఎదురైనప్పుడు తమను తాము రక్షించుకోవడానికి చట్టం కల్పించిన అవకాశాలపై ప్రజలకు సరైన అవగాహన ఉండాలి. ముఖ్యంగా భారతీయ న్యాయ సంహిత--2023లోని సెక్షన్ 35 ప్రకారం ప్రతి వ్యక్తికీ తన శరీరాన్ని, ఇతరుల శరీరాన్ని, అలాగే చట్టం పేర్కొన్న నేరాల నుంచి తన ఆస్తులను, ఇతరుల ఆస్తులను రక్షించుకునే హక్కు ఉంది. అయితే ఈ హక్కును చట్టపరమైన పరిమితులకు లోబడి మాత్రమే వినియోగించుకోవాలి.

సెక్షన్ 35 ఏం చెబుతోంది?

భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 35 ప్రకారం వ్యక్తిగత రక్షణ హక్కు రెండు ప్రధాన అంశాలను కలిగి ఉంటుంది. మొదటిది తన శరీరానికి లేదా ఇతరుల శరీరానికి హాని కలిగించే నేరాల నుంచి రక్షించుకునే హక్కు. రెండోది తనకు లేదా ఇతరులకు చెందిన చరాస్తులు, స్థిరాస్తులను దొంగతనం, దోపిడీ, ఆస్తికి నష్టం కలిగించడం, నేరపూరిత అక్రమ ప్రవేశం వంటి నేరాల నుంచి రక్షించే హక్కు. ఈ నేరాలకు ప్రయత్నించిన సందర్భాల్లో కూడా చట్టపరమైన రక్షణ హక్కు వర్తించవచ్చు.

ఇతరులను రక్షించడానికి కూడా చట్టం అనుమతి

ఆత్మరక్షణ అంటే కేవలం తమను తాము కాపాడుకోవడం మాత్రమే కాదు. కళ్లముందు మరొక వ్యక్తిపై నేరపూరిత దాడి జరుగుతున్నప్పుడు ఆ వ్యక్తిని రక్షించడానికి కూడా చట్టం అవకాశం కల్పిస్తుంది. మహిళలు, చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులు లేదా ఇతరులు ప్రమాదంలో ఉన్నప్పుడు పరిస్థితులకు అనుగుణంగా చట్టబద్ధమైన రక్షణ చర్యలు చేపట్టవచ్చు. అయితే రక్షణ పేరుతో అవసరానికి మించి బలప్రయోగం చేయడం చట్టబద్ధం కాదు.

ఆస్తుల రక్షణకు కూడా చట్టపరమైన హక్కు

ఇల్లు, భూమి, వాహనం, దుకాణం లేదా ఇతర ఆస్తులపై దొంగతనం, దోపిడీ, నేరపూరిత అక్రమ ప్రవేశం వంటి సంఘటనలు జరిగినప్పుడు ఆస్తులను రక్షించుకునే హక్కు ఉంటుంది. అయితే ఆస్తి వివాదాలన్నింటినీ ఆత్మరక్షణ పేరుతో పరిష్కరించుకోవడానికి వీల్లేదు. ముఖ్యంగా భూ వివాదాలు, కుటుంబ ఆస్తుల గొడవలు, పొరుగువారితో తలెత్తే విభేదాలను హింస ద్వారా పరిష్కరించడం చట్టవిరుద్ధం కావచ్చు. సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకెళ్లడం, న్యాయపరమైన మార్గాలను అనుసరించడం ఉత్తమం.

ఆత్మరక్షణకు పరిమితులు తప్పనిసరి

సెక్షన్ 35 కల్పించిన హక్కుకు సెక్షన్ 37 ప్రకారం కొన్ని ముఖ్యమైన పరిమితులు ఉన్నాయి. ఆత్మరక్షణ పేరుతో అవసరానికి మించిన హాని కలిగించడానికి ఎవరికీ అధికారం లేదు. ప్రమాదం నుంచి బయటపడేందుకు అవసరమైన మేరకే రక్షణ చర్యలు ఉండాలి.ప్రమాదం తొలగిపోయిన తర్వాత ప్రతీకారం తీర్చుకోవడం, పారిపోతున్న వ్యక్తిని వెంటాడి దాడి చేయడం లేదా వ్యక్తిగత కక్షలతో హింసకు పాల్పడడం ఆత్మరక్షణ పరిధిలోకి వస్తుందని భావించరాదు. కొన్ని తీవ్రమైన పరిస్థితుల్లో మాత్రమే, చట్టం నిర్దేశించిన ప్రత్యేక నిబంధనల ప్రకారం, ప్రాణాంతక బలప్రయోగానికి సంబంధించిన రక్షణ హక్కు వర్తించవచ్చు.

మహిళలు, విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

మహిళలు, విద్యార్థులు, యువత తమ చట్టబద్ధమైన హక్కులను తెలుసుకోవడం అత్యంత అవసరం. విద్యాసంస్థల్లో ఆత్మరక్షణ హక్కులు, వ్యక్తిగత భద్రత, అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం, పోలీసులకు ఫిర్యాదు చేసే ప్రక్రియపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రమాదకర పరిస్థితుల్లో సాధ్యమైనంతవరకు సురక్షిత ప్రదేశానికి వెళ్లడం, ఇతరుల



సహాయం కోరడం, పోలీసులను సంప్రదించడం వంటి చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

చట్టంపై అవగాహనతోనే సురక్షిత సమాజం

ప్రతి పౌరుడూ తన హక్కులతో పాటు బాధ్యతలను కూడా తెలుసుకోవాలి. ఆత్మరక్షణ హక్కు అనేది హింసను ప్రోత్సహించడానికి ఉద్దేశించిన చట్టం కాదు. అన్యాయమైన దాడుల నుంచి వ్యక్తుల ప్రాణాలను, ఆస్తులను కాపాడటానికి కల్పించిన చట్టబద్ధమైన రక్షణ మాత్రమే.

పౌరులు చట్టాన్ని గౌరవిస్తూ, అవసరమైన సందర్భాల్లో మాత్రమే రక్షణ హక్కును వినియోగించుకోవాలి. చట్టాలపై అవగాహన పెరిగినప్పుడే అనవసర ఘర్షణలు తగ్గి, సమాజంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం అవుతాయి.

ఆత్మరక్షణ మన హక్కు -- చట్టాన్ని గౌరవించడం మన బాధ్యత.

ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించడమే సురక్షిత సమాజ నిర్మాణానికి తొలి అడుగు.

ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయకుమార్

సీఎంను కలిసిన ఎమ్మెల్యే యాదయ్య

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి

సానుకూలంగా స్పందించి భట్టి విక్రమార్కకు ఆదేశాలు





చేవెళ్ల నవంబర్ 05 (ప్రజా జ్యోతి): **నియోజకవర్గ అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు** మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రితో మర్యాదపూర్వకంగా భేటీ అయి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులు, వాటికి అవసరమైన నిధుల గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి.. అవసరమైన నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్కను ఆదేశించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తూ నిధుల మంజూరుపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఎమ్మెల్యే కాలే యాదయ్య కృతజ్ఞతలు తెలిపారు.

మృతినొందిన స్నేహితుని కుటుంబానికి ఆపన్న హస్తం

ఆర్థిక సాయం అందజేసిన తోటి స్నేహితులు



యాచారం, నవంబర్ 05 (ప్రజాజ్యోతి): మృతినొందిన స్నేహితుని కుటుంబానికి సాయం అందించడంతో వారి స్నేహం వెల్లివిరిసింది. తమ చిన్ననాటి స్నేహితుడు మృతి చెందడంతో తోటి స్నేహితులు ఆపన్న హస్తం అందజేసి అండగా నిలిచారు. మొగుల్లవంపులో వై రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. యాచారం జెడ్పి హైస్కూల్లో 1986 – 87 బ్యాచ్ కు చెందిన ఏడవ తరగతి విద్యార్థులు మృతి చెందిన రాములు కుటుంబానికి చేయూతనిచ్చారు. ఎలాగైనా మృతి చెందిన తన స్నేహితుని కుటుంబాన్ని ఆదుకోవాలని సంకల్పంతో వారంతా కలిసి పోగుచేసిన రూ. 23 వేల ఆర్థిక సహాయాన్ని మృతుని భార్యకు అందజేశారు. తమ స్నేహంలో ఎవరికి ఆపద వచ్చిన చేయూతనివ్వడంలో ముందుంటామని స్నేహితులంతా చెప్పారు. కష్టకాలంలో అండగా నిలిచిన మిత్రుల సాయాన్ని ఎప్పటికీ మరువలేమని, స్నేహితులు కుటుంబం పట్ల చూపిన ఆదరణకు రాములు భార్య వారికి కృతజ్ఞతలు తెలిపారు. సాయం అందించిన వారిలో భూతరాజు అబ్బయ్య, ఎలిమినేటి యాదయ్య, ఈ యాదయ్య, పరశురాములు, సిహెచ్ సాయిలు తదితరులు ఉన్నారు.

అధికారం కోసం బీజేపీ ఎంతకైనా తెగిస్తుంది

ముంబై: మహారాష్ట్రలోని మహాయుతి ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. కొల్హాపూర్‌లోని గోకుల్ డెయిరీ సహకార సంస్థ ఎన్నికల్లో ప్రజా తీర్పును తారుమారు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. డైరెక్టర్ల బోర్డులో మెజారిటీ సాధించేందుకు ఎన్నికల అనంతరం నిబంధనలను మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఈ మేరకు గురువారం తన ఎక్స్ ఖాతాలో ఆయన పోస్టు చేశారు. "గోకుల్ డెయిరీ ఎన్నికల్లో పాల ఉత్పత్తిదారులు బీజేపీ కూటమిని ఓడించారు. అందుకే ఎన్నికల తర్వాత నిబంధనలను మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. బోర్డులో నలుగురు డైరెక్టర్లను నియమించి, 12 మందిని 16 మందిగా మార్చడం ద్వారా మెజారిటీని దక్కించుకోవాలని చూస్తున్నారు. ఇది పాల ఉత్పత్తిదారుల ఓట్లను దొంగిలించడమే. ప్రజా తీర్పును కల్తీ చేయడమే. అధికారాన్ని కాపాడుకోవడానికి బీజేపీ ఎంతకైనా తెగిస్తోంది. రైతుల ఓట్లను దొంగిలించే వారిని రైతాంగం ఎప్పటికీ మరచిపోదు" అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

కాంగ్రెస్ ప్యానెల్‌కు 13 స్థానాలు

ఈ వ్యవహారంపై కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా చేసిన పోస్టును కూడా రాహుల్ గాంధీ తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. అక్టోబర్ 19న జరిగిన గోకుల్ డెయిరీ ఎన్నికల్లో మొత్తం 25 స్థానాలకు పోటీ జరగగా, కాంగ్రెస్ నేత



సతేజ్ పాటిల్ నేతృత్వంలోని ప్యానెల్ 13 స్థానాల్లో విజయం సాధించిందని పవన్ ఖేడా తెలిపారు. మహాయుతి కూటమి మద్దతున్న ప్యానెల్ 12 స్థానాలకే పరిమితమైందన్నారు. అయితే, డైరెక్టర్ల సమావేశానికి అవసరమైన కోరం లేకపోవడంతో ఛైర్మన్ ఎన్నిక వాయిదా పడిందని పేర్కొన్నారు. మహాయుతి మద్దతున్న డైరెక్టర్లు సమావేశాలకు హాజరు కాకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో నవంబర్ 10న తిరిగి ఎన్నికలు నిర్వహించాలని బాంబే హైకోర్టు ఆదేశించినట్లు వెల్లడించారు.

నామినేటెడ్ సభ్యుల నియామకంపై వివాదం

ఎన్నికైన డైరెక్టర్ల బోర్డు కార్యకలాపాలను ప్రభావితం చేసేలా మహారాష్ట్ర మంత్రివర్గం కొత్త ప్రతిపాదనకు ఆమోదం తెలిపిందని పవన్ ఖేడా ఆరోపించారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకులను మినహాయించి, రూ.500 కోట్లకు పైగా వార్షిక టర్నోవర్ కలిగిన సహకార సంస్థల మేనేజింగ్ కమిటీల్లో ఐదుగురు ప్రభుత్వ నామినేటెడ్ సభ్యులను నియమించే ప్రతిపాదన తీసుకొచ్చిందన్నారు. వీరిలో నలుగురికి ఓటు హక్కు కల్పించే నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రభావితం అయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సహకార సంస్థల స్వయంప్రతిపత్తిని కాపాడేందుకు న్యాయపోరాటం చేస్తామని, అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు.

ఓటరు కార్డుపై కాంగ్రెస్ అభ్యంతరం

ఇదిలా ఉండగా, సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించేందుకు ఆధార్‌తో పాటు ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్)ను ఉపయోగించాలన్న కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ వ్యాఖ్యలపైనా కాంగ్రెస్ స్పందించింది. ఓట్ల చోరీ కేవలం ట్రైలర్ మాత్రమేనని, అసలు కథ హక్కుల చోరీ అని విమర్శించింది. ఈ అంశంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ స్పందిస్తూ, సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపునకు ఆధార్‌కు బదులుగా ఓటరు గుర్తింపు కార్డును ఉపయోగించాలన్న ప్రతిపాదనపై ప్రశ్నలు లేవనెత్తారు. కేంద్ర ప్రభుత్వ అధికారిక విధానం ఇదేనా అని నిలదీశారు.

ధైర్యముంటే ప్రధానికి లేఖ రాయండి

కర్నాల్: ఎస్ఐఆర్, ఈవీఎంల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీతో బహిరంగ చర్చకు రావాలంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన సవాల్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. చర్చించాలనే చిత్తశుద్ధి, ధైర్యం ఉంటే ప్రధానమంత్రికి అధికారికంగా లేఖ రాయాలని సూచించారు. ఎస్ఐఆర్, ఈవీఎంలు, చొరబాటుదారుల అంశాలపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. హరియాణాలోని కర్నాల్‌లో బీజేపీ నిర్వహించిన 'లోక్‌తంత్ర బచావో.. అరాజకత హఠావో' యాత్రలో ఆయన ప్రసంగించారు.

రాహుల్‌పై అమిత్ షా విమర్శలు

పార్లమెంట్‌ను సజావుగా నడవనివ్వకుండా బయట రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరిగితే సరిపోదని, ప్రవర్తన కూడా రాజ్యాంగబద్ధంగా ఉండాలని అమిత్ షా వ్యాఖ్యానించారు. పార్లమెంట్‌లో చర్చలకు సహకరించకుండా వాకౌట్లు, ఆందోళనలకు దిగడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. మృతుల పేర్లతో పాటు బంగ్లాదేశ్ చొరబాటుదారులు, రోహింగ్యాల పేర్లతో ఉన్న బోగస్ ఓట్లను ఎన్నికల సంఘం తొలగిస్తుంటే కాంగ్రెస్‌కు అభ్యంతరం ఎందుకని ప్రశ్నించారు. చొరబాటుదారులే కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకుగా ఉన్నారని, అందుకే ఓటర్ల జాబితా ప్రక్షాళనను అడ్డుకునేందుకు 'ఓట్ల చోరీ' అంటూ ప్రచారం చేస్తోందని ఆరోపించారు. దేశ పౌరులకు మాత్రమే ఓటు హక్కు



ఉండాలని, చొరబాటుదారుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని అన్నారు.

పార్లమెంట్ చర్చలకు సహకరించాలి

ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ అత్యున్నత చర్చా వేదిక అని అమిత్ షా పేర్కొన్నారు. కీలక అంశాలపై అక్కడ చర్చించకుండా కాంగ్రెస్ అడ్డంకులు సృష్టిస్తోందని విమర్శించారు. పార్లమెంట్‌ను పనిచేయనివ్వకుండా బయట ఆందోళనలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వ్యాఖ్యానించారు. దేశంలోని పార్లమెంట్, శాసనసభలు, గ్రామాలు, పొలాల్లోనూ బీజేపీ కాంగ్రెస్‌కు తగిన సమాధానం ఇస్తుందని అన్నారు. ప్రజలను సమీకరించి ఆందోళనలు చేయాలని కాంగ్రెస్ భావిస్తే ఎదుర్కొనేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

ఓటు హక్కు విలువను వివరించిన సైనీ

హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ కూడా కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యానికి సామాన్య పౌరుడి ఓటే అతిపెద్ద బలమని పేర్కొన్నారు. సంపద, పలుకుబడి, రాజకీయ నేపథ్యంతో సంబంధం లేకుండా పోలింగ్ బూత్‌లో ప్రతి ఒక్కరికీ సమాన ఓటు హక్కు ఉంటుందని వివరించారు. రైతులు, కార్మికులు, యువత, మహిళల ఆకాంక్షలకు ఓటు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ఎన్నికల సంఘం చేపట్టే ఓటర్ల జాబితా సవరణ సాధారణ ప్రక్రియేనని సైనీ పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ అసత్య ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని బీజేపీ నేతలు పేర్కొన్నారు.

చర్చకు సిద్ధమన్న రాహుల్

కాగా, అంతకుముందు రాహుల్ గాంధీ ప్రధాని మోదీతో బహిరంగ చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు. దేశంలోని 73 శాతం మంది యువత తమ మధ్య చర్చ జరగాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రధాని ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదని, కీలక దేశీయ అంశాలపై చర్చించేందుకు ముందుకు వస్తే చాలన్నారు. నిరుద్యోగం, దేశ భద్రత, ఆర్థిక వ్యవస్థ వంటి ప్రజా సమస్యలపై దేశంలోని ఇద్దరు అగ్రనేతలు ఒకే వేదికపై చర్చించడం ప్రజాస్వామ్యానికి అవసరమని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు.

అనుమతిలేని పేలుళ్లు.. ముగ్గురి అరెస్ట్

ఓ వెంచర్ లో చట్ట విరుద్ధంగా బ్లాస్టింగ్

యాచారం, నవంబర్ 05 (ప్రజాజ్యోతి): ఓ వెంచర్లో చట్ట విరుద్ధంగా బ్లాస్టింగ్కు పాల్పడుతున్న వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమతి లేకుండా పేలుళ్లు జరుపుతున్న ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. సిఐ నందీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపల్లి గ్రామంలోని '101-నేచర్ సిటీ వెంచర్'లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా చట్టవిరుద్ధంగా బ్లాస్టింగ్ జరుపుతున్న వారిపై పోలీసులు దాడులు చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు బ్లాస్టింగ్కు పాల్పడుతున్న వారిపై దాడులు చేసి నల్గొండ జిల్లాకు చెందిన సంపంగి వీరస్వామి, కొమ్మెర కుమార్, నార్రె ఈదయ్యగా గుర్తించినట్లు చెప్పారు. వెంచర్ సూపర్ వైజర్ దండుగుల నరసింహ, యజమాని షేక్ మోహినుద్దీన్ల ఆదేశాల మేరకే బ్లాస్టింగ్ చేస్తున్నట్లు అరెస్ట్ అయినవారు అంగీకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ వెల్లడించారు.

ఏడు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ

న్యూఢిల్లీ: ఏడు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల వార్షిక ప్రత్యేక సంక్షిప్త సవరణ (ఎస్ఎస్ఆర్) చేపట్టనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. అర్హులైన ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా యువతకు ఓటరు జాబితాలో చోటు కల్పించడం ఈ ప్రక్రియ ప్రధాన ఉద్దేశమని వెల్లడించింది. ఇందుకోసం అవసరమైన సిబ్బందిని సమకూర్చాలని ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు లేఖ రాసింది. నకిలీ ఓటరు ఎంట్రీలు, ఒకే వ్యక్తి పేరుతో పలుచోట్ల ఓట్లు ఉన్నాయనే ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని ఆదేశించింది.

నవంబర్ 30న ముసాయిదా జాబితా

అరుణాచల్‌ప్రదేశ్, చండీగఢ్, దాద్రా నగర్ హవేలీ, డామన్ అండ్ డయ్యూ, మిజోరం, ఒడిశా, సిక్కింలలో ఈ ప్రత్యేక సంక్షిప్త సవరణ చేపట్టనున్నారు. 2027 ఏప్రిల్ 1, జులై 1, అక్టోబర్ 1 తేదీల నాటికి ఓటు హక్కు పొందే అర్హత కలిగిన వారి నుంచి ముందస్తు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అభ్యంతరాలు, దరఖాస్తుల పరిశీలన అనంతరం నవంబర్ 30న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. 2027 జనవరి 21న తుది జాబితాను ప్రకటించనున్నారు.

ఆధార్ తప్పనిసరి కాదు

కొత్త ఓటరు నమోదుకు ఉపయోగించే ఫారం-6, వివరాల మార్పులు, చేర్పుల కోసం వినియోగించే ఫారం-8లో ఆధార్ వివరాలు సమర్పించడం పూర్తిగా స్వచ్ఛందమని ఈసీ స్పష్టం చేసింది. ఆధార్ వివరాలు ఇవ్వలేదనే కారణంతో ఏ దరఖాస్తునూ తిరస్కరించరాదని, ఇప్పటికే ఓటరు జాబితాలో ఉన్న వారి పేర్లను తొలగించరాదని పేర్కొంది.

ఓట్ల తొలగింపుపై నిఘా

ఒకే వ్యక్తి పేరు పలుమార్లు నమోదైందనే కారణంతో ఓట్లను తొలగించే ముందు క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరి చేసింది. ఒక పోలింగ్ కేంద్రం పరిధిలో రెండు శాతానికి మించి ఓట్ల తొలగింపులు ఉన్నా